**ANDHRA PRADESH**
**LEGISLATIVE ASSEMBLY DEBATES**

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధ వారము, జూన్ 30, 2004**

**12 వ శా. స. I (II) స. వాల్యూం -- III సంబరు -- 1**

**శక సంవత్సరము - 1926, ఆషాఢం - 9**

**WEDNESDAY, THE 30th JUNE, 2004**

**12 L.A. I (II) S. VOL-- III No. - 1**

9 - Ashada , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఏడవ రోజు )

**బుధ వారము, జూన్ 30, 2004**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**30-6-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

3. ప్రకటన

నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులకు సంబంధించి ఒక సెమినార్ ఏర్పాటు గురించి

4. సభా కార్యక్రమము

--------

## సభా కార్యక్రమము

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట): అధ్యక్షా, నిన్న డిస్కషన్ మధ్యలోనే ఆపేశారు. మాకు సరైన జవాబు రాలేదు.

MR.SPEAKER: Adjournment motion given notice of by Sri Ch.Venkata Reddy and others regarding admissions into Ashram Schools for Girijan students which are not taken up though fifteen days have lapsed after opening the schools, thereby thousands of students seeking admission into school and their parents are made to go round the schools, is disallowed.

శ్రీ జి. దేముడు(చింతపల్లి): అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్.

MR. SPEAEKR: I understand the seriousness of the issue. Please come in other form. I will allow it.

శ్రీ ఇ. దయాకరరావు: దయచేసి మాకు న్యాయం చేయండి.

మిస్టర్ స్పీకర్: నిన్న హౌస్ ఎడ్జర్న్ చేసేముందు లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను రెండుసార్లు అడిగాను, రెస్పాన్స్ రాలేదు. He had nothing more to say. So I had to adjourn the House. Now the issue is closed. చాలా ఎలాబొరేటెడ్‌గా డిస్కషన్ జరిగింది. షార్ట్ డిస్కషన్‌కు 2 గంటలు మాత్రమే కేటాయించవలసి ఉండగా సుమారు 4 గంటలపాటు చర్చించాము. I gave you ample opportunity for personal explanation.

శ్రీ ఇ. దయాకరరావు: దయచేసి మా ప్రాణాలకు రక్షణ కల్పించండి.

మిస్టర్ స్పీకర్: మీరు అడగవలసినది అడిగారు, ప్రభుత్వం చెప్పేది చెప్పటం జరిగింది. ఆ ఇస్యూ అంతటితో క్లోజ్ అయినది.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: కేవలం తెలుగుదేశంపార్టీ కార్యకర్తలను చంపుతున్నారు. రక్షణ కల్పించమని మేము అడుగుతున్నాము. ఆ విషయంలో ఒక్క మాట కూడా చెప్పటం లేదు అధ్యక్షా. రక్షణ కల్పిస్తాము, న్యాయం చేస్తామనే ఒక్క మాట కూడా ప్రభుత్వంనుండి రాలేదు. దీనిపై స్పష్టంగా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: జనార్ధనరెడ్డిగారూ, నిన్న షార్ట్ డిస్కషన్ ఎలా చేసిన విషయం మీకు తెలుసు. షార్ట్ డిస్కషన్‌లో 2 గంటలకంటే ఎక్కువ సమయం తీసుకోకూడదు. అయినప్పటికీ మీరు అడిగారు కాబట్టి మూడున్నర గంటలనుండి నాలుగు గంటలసేపు చర్చ జరిగింది. హౌస్ ఎడ్జర్న్ చేయకముందు కూడా ఇంకా ఏమైనా ఉందా అని అడిగాను. అప్పుడు ఏమీ అనకుండా ఈరోజు వచ్చి మరలా మాట్లాడతామంటే బాగోదు. ప్లీజ్ మీరు కూర్చోండి. మీకు మరలా అవకాశం వస్తుంది. బడ్జెట్‌పై మాట్లాడేప్పుడు లా అండ్ ఆర్డర్ ఇస్యూలో మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య: నిన్న 3.45 గంటల వరకు కూర్చుని వర్కింగ్ లంచ్ కూడా లేకుండా అసాధారణమైన రీతిలో చర్చించుకున్నాము.

శ్రీ ఇ. దయాకరరావు: మాకు జవాబు రాలేదు.

శ్రీ కె. రోశయ్య: ఒకటికి నాలుగుసార్లు సభ్యులకు అవకాశం ఇచ్చినప్పటికీ మేమెవరం అభ్యంతర పెట్టలేదు. వారు రెయిజ్ చేసిన ప్రతి విషయానికీ సమాధానం చెప్పాము. గౌరవనీయులైన రామకృష్ణుడుగారిని, రాజేశ్వరరావుగారిని ప్రత్యేకంగా అడుగుతున్నాము. ఏదైనా విషయం వస్తే కౌల్ అండ్ షక్దర్, రూల్స్ బుక్ తీసుకుని చెబుతారు కదా మరి ఏ రూల్‌క్రింద ఇప్పుడు మాట్లాడుతున్నారో చెప్పగలరా? మీరేదైనా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారా? సభలో నిబంధనలు పదేపదే ఉటంకిస్తారు కదా? మీ మిత్రులకు ఇప్పుడు సూచనలు ఇవ్వండి. స్పీకర్‌గారు క్వశ్చన్ అవర్ టేకప్ చేయవలసి ఉన్నప్పటికీ మీ సభ్యులందరూ వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు. దీనికి ఏదైనా రూల్ పర్మిట్ చేస్తోందా? సమాచారం కావాలనేది వేరే విషయం. సమాచారం ఇచ్చిన తరువాత కూడా ఈవిధంగా ప్రవర్తిస్తున్నారు. దయచేసి నిబంధనలను గుర్తిద్దాము. మీరు కోరుకున్న జవాబులు ఇవ్వటానికి ప్రభుత్వం తయారుగా లేదు. వాస్తవాలు చెబుతున్నాము. మీరు 9 ఏళ్లు ప్రభుత్వంలో ఉన్నారు. ఎప్పుడైనా మీరు ప్రతిపక్షం ఇచ్చిన దానిని ఇచ్చినట్లు చదివి విన్పించారా? ప్రతిపక్షం ఏది కోరుకుంటే అది ప్రభుత్వం చదివి విన్పించలేదు. ఇదెక్కడి సాంప్రదాయం? పరిపాలనా అనుభవం లేనివారు మాట్లాడితే అర్థంచేసుకోవచ్చు. 9 ఏళ్ల ప్రభుత్వాన్ని నడిపిన మీకు చెప్పాలా? మేము అనుకున్న రీతిలో చెప్పలేదంటున్నారు, ఇదెక్కడ పద్ధతి?

డా. ఎన్. జనార్ధనరెడ్డి(నాగర్ కర్నూల్): రక్షణ కావాలంటే ఇవ్వటంలేదు.

మిస్టర్ స్పీకర్: రూల్.61 క్రింద ఎలా చేశాము. రూల్ 61 స్పష్టంగా ఉంది. చర్చను 2 గంటలపైన ఎలా చేయకూడదు. అయినప్పటికి మూడున్నరనుండి నాలుగు గంటలపాటు చర్చించాము. ఎడ్‌జర్న్ కాకముందే 'anything more' అని నేను అడిగాను, అప్పుడు మీరు చెప్పలేదు.

MR. SPEAKER: Minister for Legislative Affairs quoted rule 61. Do you have anything to add to suggest to facilitate the smoother functioning of the House?

SRI Y. RAMAKRISHNUDU(Thuni): We always cooperate. There is no doubt about it. మా హక్కులు కూడా ఉన్నాయి. రోశయ్యగారు గత శాసనసభలో లేరు. గత శాసనసభలో ఉండి ఉంటే ఈరోజు ఈవిధంగా మాట్లాడి ఉండి ఉండరు. క్లోజ్ చేసిన సబ్జక్ట్స్ కూడా రీఓపెన్ చేసిన సందర్భాలు తమకు తెలుసు. 11వ అసెంబ్లీలో వారికి తెలుసు. దాని జోలికి నేను పోవటంలేదు. నిన్న శాసనసభలో జరిగిన విషయంపై డిస్కషన్ అయిన తరువాత మేము రిప్లై డిమాండ్ చేశాము. 4, 5 డిమాండ్స్‌కు స్పెసిఫిక్‌గా ఏవిధమైన సమాధానం రాలేదు. మాకు ఆప్షన్ ఉన్నది. మరల మరల డిమాండ్ చేస్తాము. గవర్నమెంట్ తరపున వారు చెప్పే సమాధానం వారు చెప్పారు. మేము డిమాండ్ చేసినప్పటికీ వారు స్పష్టంగా ముందుకు రానప్పుడు మాకు అనేక అవకాశాలు ఉన్నాయి. మేము చెప్పమన్నప్పుడు హౌస్ ఎడ్‌జర్న్ చేయటం జరిగింది.

రెండవ విషయం ఏమంటే మా సభ్యులు చాలామందిపై పర్సనల్ ఎలిగేషన్స్ చేశారు. అయ్యన్నపాత్రుడుపైన, రవిగారిపైన ఎలిగేషన్స్ చేశారు. రవిగారి ఫ్యామిలీ చరిత్రగురించి వ్రాశారు. అసెంబ్లీ చరిత్రలో ఒక వ్యక్తిగురించి స్టేట్‌మెంట్ ఇచ్చిన సందర్భాలు లేవు. మా సభ్యుల మీద పర్సనల్ ఎలిగేషన్స్ పెట్టినప్పుడు రూల్ 284 క్రింద పర్సనల్ ఎలిగేషన్స్‌పై చెప్పుకోవటానికి కూడా అవకాశం రాలేదు. మేము రూల్.284 క్రింద అడిగాము. I will assist the Chair. I will assist the Speaker. Please see para 5 on page 412 of Kaul and Shakdher. దాని ప్రకారం నిన్న సభలో లేని సభ్యులు ఎవరైనా ఉంటే, నిన్న పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వకపోతే ఈరోజు ఇవ్వవచ్చునని ఉంది. ఈ రోజు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి. మా డిమాండ్స్ కన్‌సీడ్ చేయాలి. అపోజిషన్‌కు ఉండే హక్కును కాపాడవలసినదిగా అడుగుతున్నాము.

ఉ.8.40

MR.SPEAKER: Yesterday, before the day began you wanted to name.ఆ విధంగా మీరు కొన్ని నేమ్స్ ఇచ్చారు. అలిగేషన్స్ చేయకుండా మాట్లాడమనిఆ సందర్భంలో నేను చెప్పడం జరిగింది. Restraint was maintained probably at certain levels. I have given an opportunity to the concerned member. That is one thing. The second thing is నిన్న ఈ చర్చ జరిగిన సందర్భంలో ప్రభుత్వానికి మీ డిమాండ్ మీరు చేశారు. గవర్నమెంటు చెప్పవలసింది చెప్పింది. ఆ విధంగా Government made its stand clear. At the end of the debate I called the Leader of the Opposition twice. Before adjourning the House I called him twice. There was no response from him. Assuming that the issue was closed I adjourned the House. Short discussion should not take more than two hours. Rules are very clear. మీకు తెలుసు షార్ట్ డిస్కషన్ అనేది రెండుగంటల సేపు మాత్రమే జరగాలి. రెండు గంటలు కాకుండా మూడున్నర గంటల పాటు చర్చించడం జరిగింది. ఈ ఇష్యూ మీద రెండు మూడు సార్లు మీరు డిమాండ్ చేశారు. దాని మీద ప్రభుత్వం వారు చెప్పవలసింది చెప్పాక ఆ ఇష్యూ అంతటితో క్లోజ్ అయిపోయింది. But I had to draw a line somewhere. Even the rules do not permit. So the issue was closed. It is not that the House is closing today. Since it is Budget session there will be debate on

Home demands. Winding up will be available for the main opposition. In fact yesterday I called you twice to add if there was anything.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన రామకృష్ణుడు గారికి నేను మనవి చేసేదేమంటే మనకు కొన్ని రూల్స్ వున్నాయి. ఆ రూల్స్ ప్రకారమే మనం సభను నడుపుకోవాలి. వారు చెబుతున్నారు చర్చలలో సంపూర్ణమైన సమాచారం రాకపోతే గతంలో ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో ఈ విధంగా లేవనెత్తాయన్న విషయాన్ని వారుగుర్తు చేస్తున్నారు. బహుశా గతంలో ఎప్పుడైనా తెలిసీ తెలియని, పెద్దగా చదువుకోని నాలాంటి వారు మాట్లాడటానికి ప్రయత్నం చేయబోతుంటేఅది తప్పని వారు కరెక్ట్ చేసేవారు. రూల్స్ గురించి చెప్పేవారు. ఎందుకంటే వారి దగ్గర ఎల్లప్పుడూ కౌల్ అండ్ షక్దర్ పుస్తకం వుండేది. దానిని చూసి ఎప్పుడూ రూల్స్ గురించి మాట్లాడేవారు. అధ్యక్షా, మనందరికీ తెలుసు. సభా కార్యక్రమాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభమవుతాయని. Day must start with it. కాబట్టి క్వశ్చన్ అవర్ ముందుగా జరగడానికి సహకరించాలని మనవి చేస్తున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: Sir, I am speaking according to rules. Please give a ruling. I am not going into those details. ఎందుచేతంటే రూల్స్ చాలా క్లియర్‌గా వున్నాయి.

MR.SPEAKER: Let me set the record straight.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా కావాలంటే రూల్స్ ప్రకారం వారు స్పీకర్ గారిని అప్రోచ్ అయి, వారి అనుమతి తీసుకొని ఈ సభలో రెయిజ్ చేయవచ్చు.కాని రూల్స్‌ను అతిక్రమించి వ్యవహరిస్తే ఎలా? ఎందుకంటే వారు గతంలో ఇదే సభలోఎప్పుడూ నిబంధనల గురించి, రూల్స్ గురించి చెప్పగలిగే వారు. ప్రతి దానికి ఆ రూల్స్‌తో ముడిపెట్టి ఎడాపెడా వాయించగలిగే వారు. కనుక దయచేసి వారు కొంచెం సవ్యంగా వ్యవహరించవలసిన అవసరముంది. అధ్యక్షా, గత శాసన సభలో నేను లేకపోయినా నేను చాలాసార్లు విన్నాను. ప్రతిపక్షం కోరుకున్న విధంగా సమాధానాలు రావు, మా దగ్గరున్న సమాచారమే మేము ఇస్తాం, దానినే మీరు వినాలని చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ప్రతిపక్షాన్ని గద్దించిన సందర్భాలు చాలా వున్నాయి. పోనీ వారిని ఒక పని చేయమనండి అధ్యక్షా, వారినే రాసి ఇవ్వమనండి, దానినే మేము చదువుతాం. సరేనా?

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

ప్రభుత్వం వద్ద వున్న సమాచారాన్ని అరమరికలు లేకుండా సభముందు పెట్టాం. వారు ఆశించిన మేరకు దిన పత్రికల్లో పబ్లిసిటీ రాలేదని ఈ విధంగా చేస్తున్నారు తప్పితే మరొకటి కాదు. నిన్నటి దినపత్రికల్లో ఏదో పొడుస్తారని అనుకుంటే పొడవలేకపోయారని రాశారు. అందువల్ల ఈ విధంగా చేస్తున్నారు. నిన్నటి చర్చలో మిగిలిపోయిన అంశాలేమైనా వుంటే రూల్స్ ప్రకారం వారు స్పీకర్ గారి అనుమతితో క్వశ్చన్ అవర్ తరువాత వాటిని రెయిజ్ చేయవచ్చు. అంతే కాని క్వశ్చన్ అవర్ స్టార్ట్ కాకుండా అడ్డుపడటం సమంజసం కాదు.

SRI Y.RAMAKRISHNUDU: Sir, he has thrown a challenge. Allow me to reply. అధ్యక్షా, నిన్నటి చర్చలో మా సభ్యుల మీద బురద చల్లే ప్రయత్నం చేశారు. మేము రూల్స్ ప్రకారమే డిమాండ్ చేస్తున్నాము. రూల్ 84 మరియు కౌల్ అండ్ షక్దర్ పేజి 412లో చాలా క్లియర్‌గా వుంది. పర్సనల్ అలిగేషన్స్ చేసినసభ్యులమీద వారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి అవకాశమివ్వమని క్లియర్‌గా వుంది కాబట్టే మేము డిమాండ్ చేస్తున్నాం.

MR.SPEAKER: Let me set the record straight. I will give you an opportunity. Again I am reiterating. Two things have come up. One is personal allegation. పర్సనల్ అలిగేషన్స్ అటువైపు నుండి కాని, ఇటువైపు నుండి కాని ఎవరు చేసినా వాటిని ఎక్స్‌పంజ్ చేస్తానని చర్చ ప్రారంభంలోనే నేను చెప్పడం జరిగింది. I was very clear. I said that any allegation has to be substantiated. Allegations which are wild in nature will be expunged The House will be having only self-explanations. I was very clear on that. Mr.Narendra Kumar wanted an explanation. He was given opportunity. Then I made myself clear when Mr.Kesav and Mr.Ayyanna Patrudu wanted opportunity. During the course of the reply I gave opportunity to the Leader of the Opposition. Nothing came forward. That is why the issue was closed. Now we cannot rake it up again and again. ఆ ఇష్యూను క్లోజ్ చేసిన తరువాత మళ్లీ దానిని లేవనెత్తడం సమంజసం కాదు.

(తెలుగు దేశం సభ్యుల వైపు నుండి అంతరాయం)

I am sorry. We cannot go on like this. The issue is closed. Please take your seats.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, రూల్ 84లో క్లియర్‌గా వుంది. అది బ్రీఫ్‌గా వుంది. అదే కాకుండా కౌల్ అండ్ షక్దర్ పేజి 412, పేరాఫోర్ అండ్ ఫైవ్ ఒకసారి చూడండి."When a member is present in the House at the time allegations are made he is normally permitted to make a statement by way of personal explanation at the end of the speech of the member who makes the allegations or if the latter gives way immediately after the allegations are made. But he cannot make a long personal explanation in the midst of the speech. For that he must seek permission and raise the matter separately.
ఉ.8.50

అందుకే నిన్న కూడా నేను రూల్ కోట్ చేసి చెప్పాను. నిన్న మాపార్టీకి చెందిన కొంతమంది మెంబర్స్ లేరు. ఆ మెంబర్స్ లేకపోయినా స్టేట్‌మెంట్ ఇచ్చేటపుడు వారి పేర్లు మెన్షన్ చేశారు. హౌస్‌లో లేనందున వారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. Sir, in this context I am quoting Kaul and Shakdhar, Page N0.412, Paragraph-5, which says that when the Member in question does not wish to make a personal explanation on the spot or if he is not present at that time in the House, he is allowed to make a statement later on. " Therefore, వారికి హౌస్‌లో పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే హక్కు వుంది. రూల్ 284 ప్రకారం గాని, లేదా కౌల్ అండ్ షక్థర్ లో వున్న రూల్ ప్రకారం గాని ఎవరైతే మెంబర్స్ నిన్న హౌస్‌లో లేరో వారికి ఈరోజు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే హక్కు వుంది. కావున వారిని పర్మిట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, రామకృష్ణుడు గారు ఎంత కన్వీనియంట్‌గా చదివి వినిపించారో చూడండి. కౌల్ అండ్ షక్థర్ బుక్‌లో పేజీ నెం . 412 లో వారు చదివిన పేరాగ్రాఫ్‌ను కంప్లీట్ చేస్తున్నాను. " When the Member in question does not wish to make a personal explanation on the spot or if he is not present at that time in the House, he is allowed to make a statement later on. In this case, the Member seeking permission for a personal explanation either places personally the facts before the Speaker in his Chamber or makes a written request to him enclosing a copy of the statement to be made by him by way of proposed explanation or a gist thereof. The advance copy of the statement is examined to see to it that it is in first person so that the Member making personal explanation takes full responsibility for facts mentioned therein and the statement is brief and concise and does not introduce any further controversial debatable matter."అధ్యక్షా, ఇంకా చాలా వుంది, చదవను. స్పాట్‌లో వున్నపుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోలేకపోతే మరుసటి రోజు ఇవ్వడానికి అనుసరించవలసిన ప్రొసీజర్ వుంది. కన్వీనియంట్‌గా ఆ పేరేగ్రాఫ్‌ను వదలేసి మిగతాది చదవడం న్యాయమా? ఎవ

రైనా నిన్న పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోలేకపోతే ఈరోజు ఇవ్వడానికి they should approach the Hon'ble Speaker. పద్ధతి ప్రకారం రమ్మని చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, దయచేసి కాస్త నాగం జనార్ధన్ రెడ్డి గారిని కంట్రోల్ చేయండి సార్. పాపం ఆయన చాలా డిప్రెషన్‌లో వున్నారు. పెద్దలు ప్రతిపక్షనాయకులు సభలో వున్నారు. వారు నిన్న కూడా చర్చ ఎండ్ అయ్యేంత వరకు హౌస్‌లో వున్నారు. అధ్యక్షా, నేను తమరి ద్వారా తెలియజేసేదేమంటే, నిన్న హౌస్‌ను ఎడ్జోర్న్ చేసే ముందు Chandrababu Naidu garu , any thing else, any thing more అని రెండు, మూడు సార్లు తమరు ఆ ఛైర్ నుంచి అడిగారు. అప్పుడు వారు ఒక్క మాట అని వుంటే సరిపోయేది కదా, debate should be continued tomorrow అని ఒక్క మాట అనాలి కదా . అన్నీ తెలిసిన వారు, ఇప్పుడున్న రామకృష్ణుడు గారు అలాగే అశోక్‌గజపతిరాజు గారు గతంలో ప్రతి రోజూ కౌల్ అండ్ షక్థర్ గురించి చెప్పేవారు. రోశయ్యగారు పోయినసారి హౌస్‌లో లేరు కాబట్టి వారికి అన్ని విషయాలు తెలియవు. హౌస్‌లోకి వచ్చిన తర్వాత క్లోజర్ మోషన్ మూవ్ చేసి మమ్ములను బయటకి గెంటిన చరిత్ర ఉన్న వారు మీరు. మీకున్న ఇబ్బందుల విషయంలో we are ready to support you. మీరు నిన్న ఒక్క మాట చెప్పి వుండాల్సింది. ఈరాష్ట్రంలో ఎవరికి ఏ రకమైన ప్రాణ నష్టం గాని , ఆస్తి నష్టం గాని, ఎటువంటి వాయిలెన్స్ గాని వుండడానికి వీలు లేదు. వాటి గురించి మాట్లాడదాం . పాపం మా మిత్రులు దయాకర్‌రావు గార్కి ఏమి చెప్పినా తక్కువే. నాకు చాలా దగ్గరి మిత్రుడు, అందుకే నేను ఏమీ మాట్లాడలేను. మీరు ఒక రోజు ఛైర్‌ను ఛాలెంజ్ చేసి రెండు, మూడు గంటలపాటు సభా సమయాన్ని వృధా చేశారు, which is nothing but challenging the Chair. నిన్న మీరు We are ready to continue this debate అని ఒక్క మాట అని వుంటే బాగుండేది. కాని అలా అనలేదు. నిన్న, మొన్న క్వశ్చన్స్ పోయాయి, ఈరోజు ఇంపార్టెంట్ క్వశ్చన్స్ వున్నాయి . మేము ఏమీ చేయనీయం, మాది సింగిల్ పాయింట్ ప్రోగ్రాం అంటే ఎలా? గతంలో మీరు అక్కడ వుండి ఏమి చెప్పారు? ఏదైనా అడిగితే స్పీకర్‌ను తప్పు పడుతున్నారు, you are challenging the Chair అని అనేవారు. గతంలో వున్నవాళ్లలో కొంతమంది పెద్దలు ఇక్కడ ఇంకా మిగిలి వున్నారు. ఇప్పుడు మీరు కూడా ప్రతిరోజు ఛైర్‌ను ఛాలెంజ్ చేస్తున్నారు, ఇదెక్కడి పద్ధతి? పెద్దలు, న్యాయ కోవిదులు, మేధావులున్నారు ఇక్కడ . ప్రజలకు సంబంధించిన ఏవిషయంలోనైనా we are ready to support. అనవసరంగా సభా సమయాన్ని వృధా చేయకండి. ప్రజలందరూ మిమ్ములను, మమ్ములను చూశారు, మళ్లీ చూస్తున్నారు. రాయలసీమలో గాని రాష్ట్రంలో గాని ఎక్కడ ఏమి జరిగినా మాట్లాడదాం, జరిగిన విషయంపై ప్రభుత్వాన్ని నిల దీద్దాం కాని మీరు రోజూ వచ్చి ఈవిధంగా వ్యవహరిస్తే అసెంబ్లీ ఎక్కడ నడుస్తుందండీ? ప్రతిపక్షనాయకులకు నా విజ్ఞప్తి ఏమంటే, నిన్న ఎప్పుడైతే ఛైర్‌నుంచి ఆవిధంగా స్పీకర్‌గారు అడిగారో అప్పుడు - we will continue this tomorrow అని వుంటే బాగుండేది, కాని అనలేదు. గతంలో మీరు ప్రభుత్వంలో వున్నపుడు కనీసం ఒక మాట కూడా చెప్పకుండా ఎడ్జోర్న్‌మెంటు మోషన్స్‌ను disallow చేసిన రోజులు చాలా వున్నాయి, కావాలంటే రికార్డులు తీసి చూడండి. నిన్న స్పీకర్‌గారు మీకు అవకాశం ఇచ్చినా స్పందించకుండా ఈరోజు వచ్చి మళ్లీ ఈవిధంగా చేయడం న్యాయం కాదు.

MR. SPEAKER : I made my stand very clear. Any allegation which was not substantiated should be expunged. నిన్న కూడా చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. Basing on that if any body want to add anything they are welcomed to do so.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు చెప్పేది ఎలా వుందంటే ఈ హౌస్‌లో మిమ్ములను మేము తిట్టేది తిడుతాం, మీరెళ్లి స్పీకర్ గారి ఛేంబర్‌లో చెప్పుకోండన్నట్లుగా వుంది. అలాగైతే ఇక ఈ హౌస్ ఎందుకు? ఈ హౌస్‌లో చెప్పుకోకూడదని చెప్పండి. తిట్టేది తిడుతూ మీరెళ్లి స్పీకర్‌కు స్టేటుమెంటు ఇచ్చుకోండి, స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసు

కోండంటున్నారు. ఇదెక్కడి న్యాయం? We are asking for our democratic rights. We are requesting that an opportunity may be provided for our members to explain their stand. నిన్న రాని ఇద్దరు, ముగ్గురు మా సభ్యులు న్నారు. కౌల్ అండ్ షక్థర్ రూల్స్ ప్రకారం పర్సనల్ ఎక్స్ప్లనేషన్ ఇచ్చుకునే హక్కు వారికి ఉంది. దయచేసి వారిని ఎలౌ చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : ఆ మాట నేను అనలేదు. కౌల్ అండ్ షక్థర్ రూల్స్ బుక్‌లో వారు చదివి వినిపించిన సెంటెన్స్‌ను పూర్తి చేశానంతే . అందులో ప్రొసీజర్ చెప్పారు, స్పీకర్‌గారి ఛేంబర్‌కు వెళ్లి చెప్పుకోవాలని, ఇది నా సొంత మాట కాదు. నేను రామ కృష్ణుడి గారిలా బి.ఏ. , బి.ఎల్ . చేయలేదు. వారికి పుస్తకాలు వ్రాసే శక్తి కూడా వుంది, నాకు అంత శక్తి ఎక్కడిది? వారు సెంటెన్స్‌ను ఇన్‌కంప్లీట్‌గా చదివారు, రామునితోక పివరండిట్లనియె..... అని అన్నారు, అలా కాదు – రామునితో కపివరుండిట్లనియె అని సరిచేసి చదివి వినిపించానంతే. దీనికి రోశయ్యగారు స్పీకర్ ఛేంబర్‌లోకి వెళ్లి చెప్పుకోమన్నారు, ఎక్క డైనా తిట్టడం మా పద్ధతా? ఆవిధంగా వ్యవహరించడం మీకు జన్మతాః వచ్చిన హక్కు .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, రాముని తోక, రోశయ్య గారి తోక కాదు. మనకు కొన్ని రూల్స్ వున్నాయి, ప్రతి ఒక్కరు కూడా వాటిని ఫాలో కావాలి. రూల్‌లో ముందు లైన్ ఎందుకు చదవలేదు? రెండవ లైనే ఎందుకు చదివారు? ఎప్పుడైనా బెని ఫిట్ అన్నది అపోజిషన్‌కు ఇవ్వాలి . రూల్స్ చాలా స్పష్టంగా వున్నాయి, మనకున్న సాంప్రదాయాలు కూడా స్పష్టంగా వున్నాయి. పర్సనల్ ఎక్స్ప్లనేషన్ అన్నది హౌస్‌లోనే ఇవ్వాలి. స్పీకర్ ఛేంబర్‌లోకి వెళ్లి ఇచ్చే పద్ధతి చరిత్రలో ఎక్కడా లేదు. కావున మా మెంబ ర్స్‌కు అవకాశం ఇవ్వండి.

ఉ.9.00

శ్రీ గాదె .వెంకట రెడ్డి(బాపట్ల): అధ్యక్షా, నిన్న జరిగిన డిస్కషన్ అనంతపురం జిల్లాకు సంబందించినంత వరకు రూల్–60 క్రింద ... Notice for raising discussion has been given. రామకృష్ణుడుగారు రెయిజ్ చేసిన ఇష్యూ ఏమిటంటే ఇంక్లూసివ్ ...so that another opportunity should be given to such of the Members whose names were raised during the discussion. Sir, in this instance I want to draw your attention to Rule -284, which says that " A member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise." ఇది దృష్టిలో పెట్టుకొని కంక్లూడ్ అయిన డిస్కషన్ అండర్ నో రూల్ కౌల్ అండ్ షక్థర్ చెప్పండి, ఇంకో రూల్ చెప్పండి. రామకృష్ణుడుగారు స్పీకర్‌గా పనిచేశారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ లేకుండానే ప్రభుత్వం ఏమి చెబితే అదే నడచిపోయింది. ముఖ్యమంత్రిగారు లేచి ఏది మాట్లాడితే అది అలౌ చేసేవారు. అయిపోయిన కార్యక్రమాన్ని మరల రెయిజ్ చేస్తాం, టైమ్ వృధా చేస్తామంటే మంచిది కాదు. ఆలోచించండి. మీ వాళ్లని గైడ్ చేయండి.

స్పీకర్: లా అండ్ ఆర్డర్ పైన చాలా ఆప్షన్స్ ఉన్నాయి. వైండింగ్ అప్ మీరే చేస్తారు. డిమాండ్స్‌లో టేకప్ చేయండి. చాలా అవకాశాలుంటాయి. చాలామంది కొత్త సభ్యులు వచ్చారు. ప్రశ్నోత్తరాలు టేకప్ చేయాలి.

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, ప్రప్రథమంగా మేము ఫలానా అసెంబ్లీ రూల్సు ప్రకారం ఒక సమస్యను లేవదీస్తున్నామని చెప్పలేదు. చెప్తామని కూడా చెప్పడం లేదు. రావడంతోనే స్పీకర్‌గారు సావధానంగా కూర్చున్న తరువాత నిన్న జరిగిన చర్చలు అసంపూర్ణంగా ముగిశాయని దానిని సంపూర్ణం చేసుకోవలసిన అవసరం ఉంది. మన రూల్సు అన్నీ కూడా పార్లమెంటరీ డెమోక్రసీ చరిత్ర అంతా చూసినప్పటికి కౌల్ అండ్ షక్థర్ తయారైందంటే దానిని ఆధారం చేసుకొని మనం, అన్ని రాష్ట్రాల్లో నిబంధనలు తయారుచేసుకున్నాము. మన చర్చలను క్రమ బద్ధం చేసుకోవడానికి ఈ రూల్సు లేనప్పుడు అగాధం,

జగన్నాధంగా ఉండేది. వాటిని అల్లరి కాకుండా క్రమబద్దీకరణ కాకుండా వివిధ సెక్షన్స్ ఏ ఏసంధర్బాలలో ఏ నిబంధన క్రింద ఏ ఏ చర్చలు జరగాలని క్రమశిక్షణ ఏర్పాటు చేసుకున్నాము. అందరం గౌరవించాలి. వివరణల కోసం కౌల్ అండ్ షక్దర్, మిగతా గ్రంధాలున్నాయి. కాని నిన్నటి చర్చ అసంపూర్ణంగా ఉంది.

MR. SPEAKER : Already half an hour is over. We have to complete the agenda.

శ్రీ సి.హెచ్ రాజేశ్వరరావుఃదీనిపైన 1, 2, 3, 4 పరిష్కార మార్గాలు డిమాండ్సు పెట్టాము. ప్రభుత్వం వారు దానికి సమాధానం చెప్పలేదు. అందువల్ల బాధితులకు తీవ్రమైన ఆందోళన ఉంది. అందుకొరకు మీ ద్వారా ప్రభుత్వం దృష్టిని ఆకర్షించి చర్చను సంపూర్ణం చేయాలని కోరడం , పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ వేరే రూలు క్రింద తీసుకోండి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన జరిగిన ఘోరమైన హత్యాకాండలకు సంబందించి మా ప్రతిపక్ష నాయకులు చెప్పిన 1, 2, 3 .... డిమాండ్సు పెట్టారు. వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి సమాధానం చెప్పకుండా పరిష్కారం చూపకుండా మమ్ములను పూర్తిగా గాలికి వదలివేసి నిర్లక్ష్య వైఖరితో ఉన్నారు. దానిని సంపూర్ణం చేయండి. ఈ చర్చను కొనసాగిస్తారా? ఏ నిబంధన క్రింద అయినా వారితో సమాధానం చెప్పిస్తారా? మీ దృష్టిని ఆకర్షించడానికి నిలబడ్డాము తప్ప నిబంధనలు ఉల్లంఘించే విధానం కాదు. మా చర్చను సంపూర్ణం చేయమని, సార్థకం చేయమని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందని, శాంతిభద్రతలుంటాయని నిర్థిష్టంగా చెప్పమని కోరుతున్నాము.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః ఈ చర్చకు సంబంధించి మొన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా లేట్‌గా తెచ్చారు. అవకాశం ఇవ్వాలని పట్టుపట్టారు. నిన్న షార్ట్ డిస్కషన్ తీసుకొని, మూడున్నర గంటలు చర్చించారు. చర్చ అయిపోయిన తరువాత అపొజిషన్ లీడర్‌కు అవకాశం ఇచ్చారు. రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు మాకు అవకాశం కూడా ఇవ్వలేదు. ప్రొటెస్ట్ చేయడానికి నెక్స్ట్ డే మేము టాపిక్ తీసుకున్నాము. కాని అవకాశం ఇచ్చిన తరువాత, చర్చ అయిపోయిన తరువాతి రోజు అదే టాపిక్ జరగాలి. నెక్స్ట్ డే అదే సబ్జెక్ట్ తీసుకోవాలంటే ఎలా? ఎవరు మొదలు పెట్టారు? ఐదుసార్లు శాసనసభకు ఎన్నికైన వరద రాజులు రెడ్డిగారిని ఎవరు మొదలు పెట్టారని మాట్లాడడం ఏమిటి? ఆయనకు క్షమాపణ చెప్పాలి. అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మాట్లాడండి. ఇక్కడ ఉన్నప్పుడు కాదు. అప్పుడున్న స్పీకర్‌గారు, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టరుగారు రూల్సు మరచిపోయినట్టున్నారు. This is not the way. They are taking the House to ransom.కొత్త మెంబర్స్‌కు అవకాశం ఇవ్వాలి. ప్రతి రోజు క్వశ్చనవర్ జరగ కుండా చేయడానికి ఈ కార్యక్రమం పెడుతున్నారు. Sir, through you, I would like to appeal to the Leader of the Opposition to let Question Hour go on. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలు మనలను చూస్తున్నారు. ఈ విధంగా హౌస్‌ను రాన్‌సమ్‌లో తీసుకోవడం మంచి పద్ధతి కాదు అని మరోసారి అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి)ః నిన్న మూడున్నర గంటల పాటు చర్చలు జరిగాయి. అనంతపురంలో జరిగిన ఇన్సిడెంట్సుపై చర్చలు జరిగాయి. కాంగ్రెసు వారు తెలుగుదేశం వారు చేశారని, తెలుగుదేశం వారు కాంగ్రెసు వారు చేశారని వ్యక్తిగత ఆరోపణలు చేసుకున్నారు. ఇరువైపుల వారు వ్యక్తిగత ఆరోపణలు చేసుకున్నమాట వాస్తవము. ఇక్కడున్న వారందరూ ప్రేక్షక పాత్ర వహించవలసి వస్తుంది. ఇది న్యాయమా? నలభై నిమిషాలు టైమ్ అయిపోయింది. చట్టాలు, రూల్సు మనం తయారు చేసుకున్నవే. అవి ఎటు కావాలంటే అటు తిప్పుకోవచ్చు. వాటికి తోకలు పుట్టించి ప్రక్క దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఫాక్షనిజమ్‌ను అణచి వేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. వారు వచ్చి 45 రోజులు కూడా కాలేదు. వారికి ఆరు మాసాల టైమ్ ఇవ్వండి. నిమిషాల మీద జరగాలంటే ఎలా? అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలోకి రావచ్చు, ప్రతిపక్షంలోని వారు

అధికారంలోకి రావచ్చు. క్షణంలో మారిపోతాయి. వాస్తవాలు గ్రహించి సభా కార్యక్రమాన్ని వృధా చేయకుండా అనవసరమైన చర్చలు కొనసాగించకుండా, రూల్సు కోట్ చేయకుండా కొత్త సభ్యులకు మాట్లాడే అవకాశం రాకుండా చేస్తే ఎలా? మమ్ములను ఎన్నుకుని పంపించిన ప్రజల యొక్క ఆకాంక్షలు తీర్చడానికి అసలు చర్చ జరగడం లేదు. నిన్న కూడా బడ్జెట్ మీద చర్చ జరగనివ్వలేదు. ఇది న్యాయం కాదు. తక్షణమే దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ వారు కాని కాంగ్రెసు పార్టీ వారు కాని పద్దతులు పాటించి సరైన పద్ధతులలో ఈ సమస్యకు పరిష్కారం తీసుకోవాలి.
ఉ 9.10

అధ్యక్షా, ఫ్యాక్షనిజం ఈ రోజు పుట్టింది కాదు, 1970 నుండి వచ్చింది. దీనిని ఈ రోజున అంతమొందించడం సాధ్యం కాదు. దీనికి మూడున్నర గంటలు సరిపోక పోతే ఎన్ని గంటలు కావాలి? మూడున్నర గంటలు సరిపోతుంది. దీనిని ఎన్ని గంటలు చర్చించినా ఈ సమస్యకు ఇరువైపులా సామరస్యపూరితమైన వాతావరణం కావాలి. అందువల్ల సభను ఇంకా అనవసరమైన కాలయాపనతో చేయక, ప్రశ్నావళిని తీసుకొని కొనసాగించవలసిందిగా నావైపు నుండి కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఇప్పుడు కూడా మీ దృష్టికి తీసుకొనిరావడం కోసం నేను చాలా ప్రయత్నం చేశాను. నేను అపోజిషన్ పార్టీ లీడరుగా మీ దృష్టికి తీసుకువస్తుంటే మీరు 5,6 మందికి అవకాశం ఇచ్చిన తరువాత మాత్రమే నాకు ఈ అవకాశమిచ్చారు. ఏదేమైనప్పటికీ ఈ ఇష్యూ మీకు బాగా తెలుసు. ఎన్నికలు అయినతరువాత జరిగినటువంటి రాజకీయ హత్యల పైన చర్చించాలని మేము బిజినెస్ అడ్వయిజరీ కమిటీ మీటింగ్‌లో కోరడం జరిగింది. దానిపైన మేము వాయిదా ప్రతిపాదన కూడా ఇచ్చాము. మీరు టెక్నికల్ కారణాల వలన సరియైన సమయానికి వచ్చామని మేము చాలా స్పష్టంగా చెప్పినప్పటికీ రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చారు, కావాలంటే నా టైం చూసుకోమని మీరు చెప్పారు. ఇష్యూ ఏ విధంగా వచ్చిందో అర్థమయితే దానికి సొల్యూషన్ వస్తుంది. అదే విధంగా ఈ రోజు ఇక్కడికి వచ్చినప్పుడు కూడా మొదటి రోజు మీరు అడ్జెర్న్‌మెంట్ మోషన్‌ను ఇవ్వకపోయినా మరలా మీరు షార్ట్ డిస్కషన్‌కు ఇచ్చినందువలన ఆరోజున కూడా మేము మీదగ్గర ఈ రోజున తీసుకోమని డిస్కస్ చేశాము. ఎందుకంటే నిన్న ముఖ్యమంత్రిగారు వుండాలి, దివాకర్ రెడ్డి గారు వుండాలి, హోం మినిష్టరు గారు వుండాలి, వారి అటెన్షకు తెచ్చి, ఈ సమస్యకు ఒక పరిష్కారం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మేము మీ ద్వారా ప్రయత్నం చేశాము. ఈ రోజున హోం మినిష్టరు గారు వుండరని మీరు చెప్పారు కాని ఈ రోజు మంత్రిగారు వున్నారు. ముఖ్య మంత్రిగారు రారని చెప్పారు కాని ఈ రోజున ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు. ఇదే హౌస్‌లో నేను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు బయట వేరే మీటింగులో వుంటే వున్న పళంగా రప్పించిన సందర్భాలు చాలా వున్నాయి. ఇది మీకేమి కొత్త కాదు అధ్యక్షా. ఇటువైపు బెంచీలలో వెనకాలే వుండి మీరు ఆ కార్యక్రమం చేశారు. ఈ నోటీసును ఒకసారి చూడండి. 1970 నుండి 2004 వరకు సమాధానం ఇచ్చారు తప్ప ఎన్నికలు పూర్తయిన తరువాత ఏమైనా ఒక్క వాక్యమైనా దీనిలో వుంటే మాట్లాడండి. నేను ఎందుకు చెబుతున్నానో దీని గురించి మీరు ఒకసారి ఆలోచించి, అర్థం చేసుకోవలసిన అవసరమున్నది. 70 నుండి 2004 వరకు ఒక్క కుటుంబం గురించే మాట్లాడారు. కావాలంటే ఆ కుటుంబం వారే సమాధానం చెబుతారు. ఒక్క పరిటాల రవీంద్ర ఇష్యూ తీసుకొని 2004 వరకు .......

( అంతరాయం )

నేను ఆ విషయం గురించే చెబుతున్నాను. అడుక్కొక్కసారి రోశయ్య గారు లేస్తే మాత్రం మైకు ఇస్తారు. అపోజిషన్ పార్టీ లీడరుగా నేను అడిగితే నాకు మైకు కూడా రెస్ట్రిక్షన్ అయితే ....

( అంతరాయం )

మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

MR. SPEAKER : Please cooperate. Yesterday, I gave you opportunity. మీరు వచ్చి ఇంకా ఫర్‌దర్‌గా అవకాశం కావాలని అడిగితే నేను నిన్న సభ వాయిదా పడకముందు రెండు సార్లు అపోజిషన్ పార్టీ లీడరుకి అవకాశమిచ్చాను. నిన్న చర్చ దాదాపు రెండు గంటలు జరిగింది. After that the issue was closed. మరలా ఈ రోజు మీరు వచ్చి పాతవే చెబుతుంటే ఎలాగండి. మీరు వేరే ఫాంలో రండి. మీరు కూర్చోండి. Please take your seats.

( SOME OF THE HON'BLE MEMBERS BELONGING TO TELUGUDESAM PARTY WERE ON THEIR LEGS)

What is this? What is that behaviour. Every time you cannot challenge the chair. It is most unfortunate. Please resume your seats. ÿ winding up చేసే అవకాశం మీకే వస్తుంది నేను చెప్పాను. వేరే ఫాంలో రండి. I made my stand clear that the issue is closed.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, పార్లమెంటు సంప్రదాయాల గురించి రోశయ్య గారు ఇవన్నీ మాట్లాడారు.

MR. SPEAKER : I gave you ample opportunity. The issue went on for three and half hours. After that the issue was closed. I am sorry, I have to conduct the House. Every day, we are missing the question hour. I gave you options also. This is not fair. Chandrababu Naidu garu, please complete.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : నేను ఆ విషయం గురించే చెబుతున్నాను. పార్లమెంటు సాంప్రదాయాల గురించి ఎన్నోసార్లు కోట్ చేశారు. మీరు కూడా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. పార్లమెంట్‌లో బాగుందని చెప్పి మీరు కూడా ఇక్కడ అన్ని కెమెరాలు బయట పెట్టించారు. అధ్యక్షా, 4,5 రోజులు ఒక ఇష్యూ పైన పార్లమెంట్‌లో తీసుకున్నప్పుడు నిన్న తీసుకున్న ఇష్యూ సరైన సమాధానం రానట్లయితే 5,6 రోజులు కూడా వరుసగా పార్లమెంట్‌లో రెయిజ్ చేసిన సందర్భాలు లేవా? అపోజిషన్ పార్టీ వాళ్ల నోర్లు పూర్తిగా నొక్కేసి ఈ హౌస్‌లో మీరు ఏమీ మాట్లాడవద్దు, మేము చెప్పింది రాయండి, మేము చెప్పింది జరుగుతుందనంటే అది డెమొక్రసీ కాదు అధ్యక్షా. ఈ రోజున ఇక్కడ మీరున్నారు. మా సెంటిమెంట్‌ను మీరు అర్థం చేసుకోవాలి. ఈ రోజున తెలుగుదేశం పార్టీ ఒక్కటే పోటీ చేస్తే, మిత్రులందరూ కలసి పోటీ చేశారు. పోటీ చేసినప్పుడు ఆటోమాటిక్‌గా ఆ విషయాలు చెబుతూ, సపోర్టు చేస్తున్నారు. అధ్యక్షా, మీరు ఒక్కటి ఆలోచించాలి.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

మేము ఒక్కటి మీ దృష్టికి తీసుకువస్తున్నాము. సభా సంప్రదాయాలను బట్టి మనం పోతున్నాము. అధ్యక్షా, మాజీ ప్రధానమంత్రి నెహ్రూగారి పైన ఏ మాత్రం అభిమానమున్నా ఒకసారి వినండి. I would like to refer to page 123 of Kaul and Shakdhar. " Speaking on 8th March, 1958 on the occasion of the unveiling of the portrait of Speaker Patel, Prime Minister Jawaharlal Nehru observed:

' The Speaker represents the House. He represents the dignity of the House, the freedom of the House and because the House represents the nation, in a particular way, the Speaker becomes the symbol of the nations freedom and liberty. Therefore, it is right that that should be an honoured position, a free position and should be occupied always by men of outstanding ability and impartiality. '

The Speaker's supreme authority inside the House is based on his capacity to inspire Members with a confidence about his sincere efforts to give rulings to the best of his ability and judgement, uninfluenced by passion or prejudice, unswayed by their impact on his personal position. All the powers vested in him are intended to enable him to ensure smooth functioning of the House. In no case, would it be

justified for the Speaker to use his powers arbitrarily or in such a manner as to prevent the House from functioning. " అధ్యక్షా, ఇవన్నీ మీరు కూడా చూడాలి.

SRI GADE VENKAT REDDY: Speaker sir, you have given a ruling that there should not be any further discussion on the subject.

(HON'BLE MEMBERS BELONGING FROM TREASURY BENCHES WERE ON THEIR LEGS)

MR. SPEAKER : Please take your seats. Let him complete. మీరు ఎందుకు కోట్ చేశారో నాకు వివరించండి. చంద్రబాబు నాయుడు గారు నేను మిమ్ములను రిక్వెస్ట్ చేసేదేమిటంటే .. Can you explain the relevance because it is affecting the chair?

DR. G. VIJAYARAMA RAO: Speaker sir, you cannot see any relevancy here.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు మీరు ఎందుకు కోట్ చేశారో నాకు చెప్పండి.

( అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈరోజు ఈ హౌస్‌లో చూస్తున్నాము. మీరు వినాలి. ఈ హౌస్‌లో మీరు ఎప్పుడు ఏ రూలింగ్ ఇచ్చినా మేము కాదనలేదు. మేము ఈ హౌస్‌లో రూల్స్‌కి కట్టుబడి వున్నాము కాని మాకు అవకాశం రావడం లేదు. నేను అపోజిషన్ పార్టీ లీడర్‌గా మైకు కోసం 10 సార్లు అడుగుతున్నాము. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు లేస్తే unchecked గా, ఆటోమాటిక్‌గా మైకు వస్తుంది. ఇది కరెక్టా అధ్యక్షా. నేను మాట్లాడుతుంటే మీరు కూడా కామెంట్ చేస్తున్నారు.

ఉ.9.20

అధ్యక్షా, నేను ఏదైనా చెబుతున్నప్పుడు అది ప్యారలల్‌గా వెళ్లిపోతుంది. ఇది సబబా? ఈ హౌస్‌లో మేము చెప్పవలసిన అభిప్రాయాలు చెప్పినతరువాత మీరు నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చింది మా మీద కక్ష సాధింపులకు కాదు, రాజకీయ హత్యలకు కాదు, మీకు అధికారం ఇచ్చింది మంచి పాలన ఇవ్వడానికి. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈ హౌస్‌లో నేను మూడు రోజుల నుండి మా కార్యకర్తలపై జరిగిన దాడులను ఆపమని మాట్లాడుతున్నాను. మా కార్యకర్తలను చంపొద్దని అడుగుతున్నాను. చాలా మంది హత్యలకు గురవుతున్నారు. మమ్మల్ని కాపాడండని అడుగుతున్నాను. హత్యలను ఆపాలని, అదే విధంగా ......

**(** ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం**)**

SRI N. KIRANKUMAR REDDY: He is misusing the mike.

MR. SPEAKER: I am asking you to please take your seats. నేను చెబుతాను, మీరు కూర్చోండి.

(అంతరాయం)

Let me also add to it. Chandrababu Naidu garu please take your seat. నిన్న చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన తరువాత కన్‌క్లూసీవ్‌గా లేదని అడ్జర్న్ చేసేటప్పుడు వారిని అడిగాను. మినిస్టర్ గారు రిప్లై ఇచ్చిన తరువాత రెండు సార్లు వారిని పిలవడం జరిగింది. I have called him twice. రెండుసార్లు పిలిచిన తరువాత వారు రెస్పాండ్ కానప్పుడు -- Obviously, I expected that there is nothing more coming from the Opposition అని నేను హౌస్ అడ్జర్న్ చేసాను. మీకు గుర్తు వచ్చినప్పుడు మాట్లాడుతాము అంటే అది తప్పు. నేను నిన్న చంద్రబాబు నాయుడు గారికి అవకాశం ఇచ్చాను, సుమారు మూడున్నర గంటల పాటు చర్చ జరిగింది. ఏ పార్టీ ఎంతెంత సేపు మాట్లాడారో ఆ వివరాలు కూడా ఉన్నాయి. రికార్డ్స్ ఉన్నాయి. గవర్నమెంట్ మాట్లాడిన తరువాత నిరసన తెలపడానికి లీడర్ అఫ ది అపోజిషన్‌కి రెండు సార్లు అవకాశమిచ్చాను. He did not respond, then the House was adjourned. But this is not fair. You are free to express yourself even if it means casting aspersions on the chair. You are entitled to it. As a Speaker I am allowing you. I have to run the House in an orderly manner, I have to finish the business that is listed for the day. ఇన్‌కన్‌క్లూసీవ్ గా ఉంది ఈ రోజు మాట్లాడుతాను అంటే అది న్యాయం కాదు. చాలా మంది సభ్యులు వారి ఇశ్యూస్ మాట్లాడాలని అంటున్నారు. మీ ఇశ్యూ మీద అసంతృప్తిగా ఉంటే వేరే రూపంలో రండి. నేను మీకు అవకాశం ఇస్తాను. బడ్జెట్ వైండింగ్ అప్ ఉంది, డిమాండ్స్ ఉన్నాయి. ప్రభుత్వం నుండి జవాబు రాలేదని అంటున్నారు, రాకపోతే మీరు తెలిపే పద్ధతులు మీకు ఉన్నాయి. అవి మీరు ఉపయోగించుకోవచ్చు. నేను మీకు అవకాశం ఇస్తాను. కాబట్టి I had to go on with the business.

(అంతరాయం)

I am sorry. Please ...

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అధ్యక్షా, .........

(అంతరాయం)

MR. SPEAKER: This is unfair, this is not done. You have made your stand and I had replied to it.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను తమరి ద్వారా ప్రతిపక్ష నాయకులకు ఒక విషయం మనవి చేస్తున్నాను. నేను లేవగానే ఆటోమ్యాటిక్‌గా నాకు మైక్ వస్తుందని, వారికి రావడం లేదని వారు అంటున్నారు. ఒకవేళ పాత సిస్టమ్ ఆ విధంగా వాళ్లు అరేంజ్ చేసి ఉంటే దానిని సెట్‌రైట్ చేద్దాము. మేము వచ్చినతరువాత వేలు పెట్టలేదు. అలాంటి సిస్టమ్‌ను మేము పెట్టలేదు. దానిని మారుద్దాము. పాత సిస్టమ్ ఆ విధంగా ఉండడం మంచిది కాదు.

(అంతరాయం)

అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు స్పీకరు గారి గురించి 123 పేజ్‌లో ఉన్నటువంటి మాట చదివి వినిపించారు. స్పీకర్ ఈ విధంగా ఉండాలని వారు చదివి వినిపించారు. స్పీకర్ పాక్షికంగా వ్యవహరిస్తున్నారని అర్థం వచ్చే విధంగా వారు మాట్లాడారు. స్పీకర్ సరిగ్గా రన్ చేయడం లేదని 123 పేజ్ ప్రకారం నడవాలని చెబుతున్నారు. It is an insult to the chair. It is a privilege. స్పీకర్ ఎలా ఉండాలో మాకు తెలియదా? ఏ స్పీకరు కూడా ఇటీవల ఎన్నిక కాగానే ఉన్నటువంటి రాజకీయ పార్టీలకు రాజీనామా చేసిన ఉదంతాలు తక్కువగా ఉన్నాయి. వారు కొత్త సాంప్రదాయాలు సృష్టించారు. మీరేమో అందరిని సమానంగా

చూస్తుంటే, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుంటే, స్పీకర్ ఈ విధంగా ఉండాలని కొత్తగా డెఫినిషన్ పెట్టాలా! స్పీకర్ ఈ విధంగా నడవాలని మీకు చదివి వినిపించాలా! ఇది ఏమి పద్ధతి? ఇదేనా మర్యాద ! ఈ సమావేశాలు ప్రారంభం అయినప్పటి నుండి స్పీకర్ డైరక్షన్‌ని ఖాతరు చేయకుండా, స్పీకర్ డైరక్షన్‌ని కాదని వారు వ్యవహరిస్తున్నారు.

(అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. నేను వేరే ఆప్షన్స్ ఇచ్చాను కదా.

SRI N. KIRANKUMAR REDDY: This is not the way.

MR. SPEAKER: It is very clear. Please take your seats.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇప్పుడే కాదు ఎప్పుడూ కూడా మీరంటే మేము గౌరవంగానే వ్యవహరిస్తాము. ఇందాక రోశయ్య గారు మాట్లాడుతూ మేమేదో మైక్ గురించి ఏవో పద్ధతులు అరేంజ్ చేసి వెళ్లామని చెప్పారు. అది వాస్తవం కాదు. నిన్న అయ్యన్నపాత్రుడు గారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వమని పదే పదే అడిగారు. నిన్న హౌస్‌లోకి వచ్చేసరికి కొంత డిస్ట్రబెన్స్ ఉంది, మేము ఫాలో అయ్యేలోపల మీరు హౌస్ అడ్జర్న్ చేసి వెళ్లారు. మేము డిమాండ్స్ ఏవైతే పెట్టామో, అవి ఇన్‌కంప్లీట్‌గా ఉన్నాయి, మొత్తం పూర్తి కాలేదు, సరైన సమాధానం రాలేదు. ఇది చాలా ముఖ్యమైన అంశం. మా దగ్గరకు పర్సనల్‌గా వస్తే మేము అడ్జస్ట్ చేస్తామని మీరు మొన్న చెప్పారు. మేము ఎన్నిసార్లు వచ్చామో మీరు ఒకసారి గుర్తుచేసుకోండి. అనంతపురం జిల్లాలో మనుషులను చంపేస్తున్నారు. వారు భయాందోళన చెందుతున్నారు, ఊరు వదిలి పారిపోతున్నారు. చాలా మంది చనిపోతున్నారు. ఇది వాస్తవం. దీని మీద రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ ఇవి ఇంకా కొనసాగుతాయని చెప్పారు. మేము కోరేదేమిటంటే, రాజకీయ హత్యలను, దాడులను నిలిపివేయమంటున్నాము. చాలా మంది వలసలు పోతున్నారు, వాటిని ఆపమని అడుగుతున్నాము. హోమ్ మినిస్టర్ గారు మమ్మల్ని బ్లేం చేసే విధంగా నిన్న మాట్లాడారు. భేషజాలకు పోవద్దని నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అడిగినప్పుడు అవకాశం ఇవ్వండి. పరిటాల రవి గారి కుటుంబానికి సంబంధించి మాట్లాడారు. 89-94 లో పరిటాల రవి గారు రాజకీయాలలో లేరు. అప్పుడు అక్కడ రాజకీయహత్యలు జరిగినప్పుడు అందరం వెళ్లి ప్రొటెస్ట్ చేశాము. కాబట్టి వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలంటే మేము నాలుగు డిమాండ్స్ అడుగుతున్నాము. చనిపోయిన వారికి అయిదు లక్షలు ఇవ్వమనండి. ఎం.ఎల్.ఏని అరెస్ట్ చేయమనండి, మంత్రి గారిని రాజీనామా చేయమనండి. సి.యం. గారిని రమ్మనండి. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు ఏవైనా డిమాండ్ చేసినప్పుడు నేను వెంటనే స్పందిచేవాడిని.

MR. SPEAKER: Please don't go into the subject. The issue is closed. You are reiterating your demand. The government has made their stand very clear. I am going to take up the regular business. మీరు ఈ విధంగా మాట్లాడితే నేను మైక్ విత్‌డ్రా చేస్తే, మైక్ కట్ చేసారని అంటారు. Please take your seats.

(అంతరాయం)

నిన్న చెప్పిందే ఈరోజు మళ్లీ చెబుతున్నారు. This is not the way. Mæü*Æøa…yìþ. The issue is closed. I am going into the question hour.

(INTERRUPTIONS)

ఉ. 9.30

(క్వశ్చన్ అవర్ తీసుకోవాలి అంటూ సి.పి.ఐ మరియు సి.పి.ఎం., టి.ఆర్.ఎస్ తదితర సభ్యులు డిమాండ్ చెయ్యసాగారు.)

మిస్టర్ స్పీకర్: ఈ ఇష్యూ క్లోజ్ అయింది. నేను క్వశ్చన్ అవర్‌లోకి వెడుతున్నాను. Very unfortunate. ఇంత సమయం ఇచ్చిన తరువాత కూడా ఎవరయినా సభ్యులు శాటిస్‌ఫై కాకపోతే, వేరే ఆప్షన్స్ ఉంటాయి. వాటిని యుటిలైజ్ చేసుకోవాలి కానీ మళ్లీ మళ్లీ అదే సబ్జెక్ట్ తెస్తూ, సభా సమయం వృధా చెయ్యడం బాగా ఉండదు. ఇష్యూ క్లోజ్ అయింది. మళ్లీ మళ్లీ చెబుతున్నాను. వేరే మార్గాలు ఉంటాయి. క్వశ్చన్ అవర్‌కి పోతున్నాను. ప్లీజ్ కూర్చోండి.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ప్లీజ్, ఇష్యూ క్లోజ్ అయింది. You have taken one hour. వారు చెప్పేది చెప్పారు. You have already lost one hour. I made my stand very clear. శాసన సభలో ఏ విధంగా, ఏ అవకాశాన్ని ఎట్లా ఉపయోగించుకోవాలి అనేది తెలుసుకుని you have to utilise that. ఈ విధంగా చెయ్యడం బాగా ఉండదు. మీకు అవకాశాలు ఉన్నాయి. మీకు నిరసన తెలుపడానికి అవకాశం ఇచ్చాను. నిన్న మీరు రెస్పాండ్ కాలేదు. ఈ రోజు వచ్చి, అవకాశం ఇవ్వండని అంటే, that is not good. I am very sorry. Speaker is very liberal today. I have already allowed one hour.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: ప్రాణాలు పోతుంటే క్వశ్చన్ అవర్ ఏమిటండీ? రోజూ చంపుతున్నారు.

మిస్టర్ స్పీకర్: ఏ ఫార్మ్‌లో రావాలో నేను చూస్తాను. No more. కూర్చోండి.

శ్రీమతి పి. అరుణ: మారణ హోమం ఆపాలి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు వారి స్థానాలలో నిలబడం అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, స్పీకర్ గారి మీద ఆరోపణలు చేస్తున్నారు. I request you to give me an opportunity.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ప్లీజ్ కూర్చోండి. ఒ.కె. ఈ విధంగా ఛైర్ మీద చెప్పడం బాగా ఉండదు. Now I am going to Question Hour. Please. I am sorry అని స్పష్టంగా చెప్పాను. అయ్యన్నపాత్రుడు గారు, కేశవ్ గారూ నిన్న చెప్పాను. ఏదయినా ఉంటే ఎక్స్‌పంజ్ అవుతుంది. ప్రతి వారికీ పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కి అవకాశం ఇవ్వాలంటే సమయం ఉండదు. ఒకరిద్దరికి ఇచ్చాను. లీడర్ ఆఫ్ ది హౌస్‌కి ఇచ్చాను. మీరు చెప్పేది చెప్పారు. గవర్నమెంట్ చెప్పింది. వేరే విధంగా చెయ్యాలంటే, వైండింగ్ అప్ ఉంది, డిమాండ్స్, ఇంకా చాలా అవకాశాలు ఉన్నాయి. 20 రోజుల పాటు సభ ఉంటుంది. అనేక అవకాశాలు వస్తాయి. Please

take your seat. వేరే రూపంలో రండి. వేరే అవకాశాలుంటాయి. Question hour is very important. మీ ప్రశ్నలు కూడా చాలా ఉన్నాయి. మళ్లీ అవకాశం వస్తుంది. ఉపయోగించుకోండి. ప్లీజ్ ప్లీజ్.

శ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూలు)ః మేము ఇక్కడ ఉండాలా, వద్దా మీరయినా చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః ఇష్యూ క్లోజ్ అయింది. క్వశ్చన్ అవర్‌కు వెడుతున్నాను. I have made my stand very clear. అయ్యన్నపాత్రుడు గారూ. రామకృష్ణుడు గారు please advise your members.మీరంతా కూర్చోండి. Issue is closed. వేరే రూపంలో వస్తే అవకాశం వస్తుంది. అప్పుడు ఉపయోగించుకోండి. I have to go on to the Question Hour. ఛైర్ మీద అస్పర్షన్స్ చేశారని కిరణ్‌కుమార్ రెడ్డిగారు అంటున్నారు. ప్లీజ్ కూర్చోండి.

( నో, నో అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి కేకలు)

ప్లీజ్ కూర్చోండి. క్వశ్చన్ అవర్ తీసుకుంటున్నాను. నేను క్లియర్‌గా చెప్పాను. మీరు కూర్చోండి. నర్సింహయ్య గారు, వెంకట రెడ్డిగారూ కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ ఇష్యూ .ం.ం..

మిస్టర్ స్పీకర్ః ఈ ఇష్యూ క్లోజ్ అయింది. I will not reopen. ఈ విధంగా చెయ్యడం బాగా ఉండదు. నిన్న నాలుగు గంటలు మాట్లాడారు. చూడండి. ఎవరు ఎక్కువ సమయం మాట్లాడారో తెలుస్తుంది. I have given you ample time. నిన్న అవకాశం ఇచ్చాను. ఈ రోజు గంటా, ముప్పై అయిదు నిమిషాలయింది.I am sorry. Please sit down. No more on this. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సీనియర్ లీడర్స్ రామకృష్ణుడు గారూ మీరు అడ్వయిజ్ చెయ్యండి మీ మెంబర్స్‌కి. Issue is closed. వేరే రూపంలో రండి. అవకాశం వస్తుంది. నిన్న అవకాశం ఇచ్చాను. గవర్నమెంట్ వర్షన్ గవర్నమెంట్ చెప్పింది. ప్లీజ్ కూర్చోండి.

**(బెల్)**

ఈ విధంగా బాగా ఉండదు. No more personal explanations. Issues which are not substantiated will be expunged from the record. దీని మీద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చే అవసరం లేదు. మీరు కూర్చోండి. Issue is very clear. I am sorry. ప్లీజ్ కూర్చోండి. అనేక అవకాశాలుంటాయి. మీకు చాలా అవకాశాలు వస్తాయి. మీరు వైండప్ చేస్తున్నారు. చెప్పవచ్చు. I am sorry.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి(పాణ్యం)ః ముఖ్యమంత్రిగారిని సభకు పిలిపించండి. ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః సారీ. దయచేసి కూర్చోండి. We have to come to the question hour. మీ ప్రశ్నలు కూడా చాలా ఉన్నాయి. ఇంపార్టెంట్ ఇష్యూస్ చాలా ఉన్నాయి. బడ్జెట్ ఉంది. బడ్జెట్ చర్చలలో అవకాశం వస్తుంది. దానిని ఉపయోగించుకోండి. వెంకట రెడ్డిగారు చెప్పారు. ఇది ఒక రోజుతో అయ్యేది కాదు. ఏదో ఒక పరిష్కారం కావాలి.

( క్వశ్చన్ అవర్ కావాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు డిమాండ్ చెయ్యసాగారు.)

శ్రీ ఎన్. దివాకర రావు: రోజూ సభా సమయం వృధా చేస్తున్నారు. క్వశ్చన్ అవర్ రావడం లేదు.

మిస్టర్ స్పీకర్: కూర్చోండి. హౌస్ ఆర్డర్‌లో ఉంటే, క్వశ్చన్ అవర్ వస్తుంది. కూర్చోండి.

( ముఖ్యమంత్రి గారు సభకు రావాలి అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి: క్వశ్చన్ అవర్ కావాలి.

ఉ. 9.40

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నిన్న నాలుగు గంటలు మాట్లాడారు. మళ్లీ అదే ఇష్యూ టేకప్ చెయ్యాలంటే ఎట్లా? ఇది పద్ధతి కాదు. ప్లీజ్.

**(బెల్)**

( క్వశ్చన్ అవర్ కావాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

( హత్యలు ఆపాలి అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి డిమాండ్)

( ''కాంగ్రెస్ ప్రభుత్వ దమన కాండ నశించాలి, కాంగ్రెస్ హత్యా రాజకీయాలు నశించాలి '' అనే ప్లకార్డ్స్‌ను తెలుగు దేశం పార్టీ సభ్యులు ప్రదర్శించసాగారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. నిన్న సుమారు 4 గంటల పాటు చర్చించారు. ప్రభుత్వం జవాబు చెప్పింది. మీకు అవకాశం ఇచ్చాను.

(ప్రభుత్వం, పోలీసుల ప్రేక్షక పాత్ర వీడాలి, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న మంత్రి జె.సి. దివాకర రెడ్డి రాజీనామా చెయ్యాలి, మంత్రి దివాకర రావును బర్తరఫ్ చెయ్యాలి, తెలుగు దేశం నాయకులను హత్యలు చేస్తున్న కాంగ్రెస్ రాజకీయాలు డౌన్ డౌన్, గోరంట్ల ఎం.ఎల్.ఎ రవీంద్రా రెడ్డిని అరెస్ట్ చెయ్యాలి అనే ప్లకార్డ్స్‌ను తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రదర్శించసాగారు.)

MR. SPEAKER; I will find solution. I will advise you. కూర్చోండి. ప్లీజ్. Issue is closed.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

Issue is closed. నేను ఎవరినీ పర్మిట్ చెయ్యడం లేదు. Very unfortunate. This type of behaviour is not good. క్లియర్‌గా చెప్పాను. వేరే అవకాశాలు వస్తాయి. మీరు రండి. ప్లీజ్. ప్లీజ్.

(హత్యలు ఆపాలి అంటూ తెలుగు దేశం పార్టీ నుండి నినాదాలు)

ఏదయినా చర్చ రూపంలో మాట్లాడితే బాగుంటుంది. చర్చలలో అవకాశం తీసుకుని మాట్లాడాలి. ఈ విధంగా ఏం సాధిస్తారు? మీకు అవకాశం ఇస్తాను. మీకు అవకాశం వస్తుంది. ఉపయోగించుకోండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

( ముఖ్యమంత్రిగారు సభకు రావాలి అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

మిస్టర్ స్పీకర్: నేను చెబుతున్నాను. మీరు కూర్చోండి. ప్లీజ్. (బెల్)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇది శాసన సభ పట్ల గౌరవం కానీ, సభాపతి పట్ల ఉండవలసిన గౌరవం కానీ కానే కాదు. దయచేసి ప్రతిపక్ష నాయకులు, సీనియర్ సభ్యులు వారి సభ్యులకు తగు సూచనలు ఇచ్చి, సభా కార్యక్రమాలను నడపడానికి దోహదపడాలని కోరుతున్నాను. ఒక వేళ '' నిన్న సరిగ్గా పెర్ఫామ్ చెయ్యలేదు'' అని పత్రికలు రాస్తే, వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లా రాయకండి. చాలా బాగా ఎఫెక్టివ్‌గా పని చేశారు అని రాస్తే, వారు తృప్తి పడతారు, ఇవాళన్నా అట్లా రాయండి అని వారిని కోరుతున్నాను. ఇదెక్కడి గోల? ఇదేం సాంప్రదాయం? గంటా పదిహేను నిమిషాలయింది. క్వశ్చన్ అవర్ టేకప్ చెయ్యలేదు. స్పీకర్‌గారి రూలింగ్‌ను ఖాతరు చెయ్యడం లేదు. సభా మర్యాదలు కానీ, సాంప్రదాయాలు కానీ మరచిపోయి అరుస్తున్నారు.

( హత్యా రాజకీయాలు ఆపాలి అంటూ తెలుగు దేశం పార్టీ నుండి నినాదాలు)

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ చెప్పండి.

శ్రీ ఎన్. దివాకర రావు: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: లీడర్ ఆఫ్ ది హౌస్‌ను పిలిచాను. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: రోశయ్యగారు మాట్లాడుతూ ఇప్పుడు కూడా చెప్పారు. రోశయ్య గారు ఒక విషయం గుర్తు చేసుకోవాలి. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము.

(అధికార పక్షం నుండి అంతరాయం)

మేము అడిగేది, ప్రతిపక్షం అంటే చులకన భావం పనికి రాదు. చాలా చులకనగా చూస్తున్నారు ప్రతిపక్షాలంటే. ఈ మాటలలోనే బయటపడుతోంది. మీకు సభలో బలం ఉందని ప్రవర్తిస్తున్నారు. టి.డి.పికి 8 శాతం వోట్లు తక్కువ వచ్చాయి కానీ రాష్ట్రంలో వోట్లు లేక కాదు. మేము అడిగేది, బయట మీరు మమ్మల్ని చంపుతున్నారు., మా ప్రాణాలు పోతున్నాయి, రాజకీయ హత్యలు చేస్తున్నారు అని మేము మాట్లాడితే, వరద రాజులు రెడ్డిగారిని పెట్టి మళ్లీ మమ్మల్ని తిట్టించి, ఈ రోజు బ్రహ్మాండంగా పొడిచాం అని పత్రికలలో వ్రాసే పరిస్థితి వస్తే ఎంత బాధాకరం? ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారిని రమ్మనండి, ప్రాణాలు కాపాడండి అంటే

అవహేళన చేస్తున్నారు రోశయ్య గారు. మీరే బాగా పొడవండి. ఏమీ నష్టం లేదు. ఇది మంచిది కాదు. బయట చంపండి. ఇక్కడ పొడవండి. పత్రికలలో రాయించుకోండి. ఆ ఘన కీర్తి మీకే ఉంటుంది. మాకు అవసరం లేదు. మేము పాకులాడడం లేదు. మా ప్రాణాలు కాపాడాలి. ముఖ్యమంత్రిగారిని పిలిపించండి. మా ప్రాణాలు పోతున్నాయి రోశయ్య గారూ. హామీ కావాలని కోరుతున్నాను. కావాలని మా కార్యకర్తలను పథకం ప్రకారం చంపుతున్నారు. మరొక సారి దణ్ణం పెట్టి కోరుతున్నాను రోశయ్య గారూ.

( ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్యః ప్రతిపక్ష నాయకులన్నా, ప్రతిపక్ష పార్టీలన్నా అత్యంత గౌరవం ఉన్నటువంటి రీతిలో ప్రభుత్వం నడుస్తోంది తప్ప వారిని .......

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మళ్లీ దయచేసి నా చేత పాత కథ అంతా చెప్పిస్తారా? దేనికి? నేను సవ్యంగా ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు చెప్పిన దానికి హుందాగా రెండు మాటలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను, ఎలవ్ చెయ్యండి అంటే పాత కథ చెప్పండని అంటారెందుకు? ప్రజాస్వామ్య యుగంలో ఉన్నాము అని వారన్నారు. ఇదివరకు ఉన్నా, లేకపోయినా 45 రోజుల నుంచీ ప్రజాస్వామ్య వాతావరణంలో జీవిస్తున్నాము. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం తగాదాలు, రక్తపాతం కోరుకునేది కాదు. ప్రోత్సహించేది కాదు. నిన్న హోం మంత్రి గారు చాలా వివరంగా, ఎన్నికల తరువాత ఈ రాష్ట్రంలో జరిగిన దారుణాలన్నింటిని ......

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఒక్క పేరు కూడా మెన్షన్ చెయ్యలేదు.

మిస్టర్ స్పీకర్ః వారిని పూర్తి చెయ్యనివ్వండి. కూర్చోండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఫ్రంట్ బెంచ్‌లో వారు ఆదర్శంగా ఉండాలండీ? ప్లీజ్.

శ్రీ కె. రోశయ్యః ఈ సంఘటనలు అన్నిటినీ కూడా వివరించడం జరిగింది. నేను చెప్పేదేమంటే, ఇంకా ...

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఎక్కడ చెప్పారు? ఒక్క సంఘటన చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ః లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారికి ఇచ్చాను. మీరు కూర్చోండి. వారిని కంప్లీట్ చెయ్యనివ్వండి.

శ్రీ కె. రోశయ్యః నిన్న చెప్పిన వివరాలు చెప్పాము. ఇంకా ఏమయినా ఉంటే, తమరు మీ ఛేంబర్‌కు పిలవండి. మాజీ ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు వారి సమాచారం ఏమయినా అసంపూర్ణంగా మేము చెప్పకుండా వదలి ఉంటే, తప్పకుండా ఆలోచిస్తాము. నేను కోరేది, తెలుగు దేశం పార్టీ వారు ఇక్కడున్నారు. మేము అక్కడున్నాము. మేము ఇక్కడకు వచ్చాము. వారు అక్కడ కూర్చున్నారు. అందరం కూడా అర్థం చేసుకోవాలి.

ఉ.9.50

ఏదీ శాశ్వతం కాదు. కనుక మేము జాగ్రత్తగా మా బాధ్యతను నిర్వర్తించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మా ప్రయత్నంలో ఎక్కడైనా లోపాలుంటే, ఎత్తి చూపవచ్చు. సరిదిద్దుకోమని చెప్పవచ్చు. గతంలో మీరు ఇంకా మెరుగైన పద్ధతులు అనుసరించి ఉంటే మీరు పొరపాట్లు చేస్తున్నారు, మేము ఈ రకంగా కంట్రోల్ చేశాము, మీరు కూడా కంట్రోలు చేయవచ్చును అనే మంచి మంచి సూచనలు చేయవచ్చు. నేను మరొక్కసారి కోరుతున్నాను ఏమి ఉన్నప్పటికీ కూడా మీ ఛాంబర్స్‌లో మాట్లాడండి.....

(తెలుగుదేశం పార్టీ గౌ.సభ్యుల నుండి అంతరాయం )

మీకు స్పీకర్‌గారి ఛాంబర్స్ అంటే గౌరవం లేదు, స్పీకర్‌గారి రూలింగ్ అంటే గౌరవర లేదు. కౌల్ అండ్ షక్దర్ పుస్తకం తీసి అందులోని అర సెంటెన్సే, అర భాగమో చదివి, రెండవ భాగం వదిలేస్తారు. ఏమి సాంప్రదాయమండీ ? ఏమి మర్యాదండీ? ఎట్లాండీ? మీలో చాలా మంది యువకులు పైకి రావలసిన వారు ఉన్నారు. ఇదా పద్ధతి? అధ్యక్షా, ఇప్పటికే గంటా ఇరవై నిమిషాలు అయిపోయింది. దయచేసి క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం . మీరు ఛాంబర్స్‌లోకి పిలవండి. మీరు మాట్లాడండి. ఎక్కడైనా అసంపూర్ణంగా ఉంటే, ఆ వివరణ ఇచ్చే దానికి ప్రభుత్వం ఎప్పుడూ తయారుగా ఉంటుంది. మేము ఏదీ కూడా హుషఫ్ చేయడానికి ప్రయత్నం చేయడం లేదు. నిన్న అరెస్టుల గురించి చెప్పారు. ఎంత మందిని అరెస్టు చేశారు అని అడిగారు. అందర్నీ అరెస్టు చేయాలనుకుంటే కొన్ని సందర్భాలలో చిత్తశుద్ధితో చేసినా కూడా.... గతంలో గాని ఇవ్వాళ గాని, దొరకకపోయి ఉండవచ్చు. దొరికినా ఎవర్నీ అరెస్టు చేయలేదు అంటే దానికి ఏమి సమాధానం చెప్పాలి. గతంలో ఎన్నో కేసులు ఉన్నాయి. ఎంతమందిని ఎప్పుడు అరెస్టు చేశారండీ . ఎన్నాళ్లుగా తప్పించుకుని తిరుగుతున్నారండీ. అందువల్ల ఆ వివరాల్లోకి వెళ్లవద్దు. మీరు అలా చేశారు, మేము ఇలా చేస్తున్నాము, రెండూ సమానమే అని చెప్పే దానికి కాదు, మాకు సంబంధించినంతవరకు చట్టాన్ని సవ్యంగా అమలు చేసే దానికి, శాంతి భద్రతలు కాపాడేదానికి ఈ రాష్ట్రంలో అరాచక శక్తుల్ని తుదముట్టించే దానికి చిత్తశుద్ధితో ప్రయత్నిద్దాం . మీరు కూడా కలిసి రండి, మంచి సలహాలివ్వండి. సి.పి.ఐ., సి.పి.ఎం ., ఎం .ఐ.ఎం.లు ఎవరు సలహా ఇచ్చినా స్వీకరించడానికి ఈ ప్రభుత్వం తయారుగా ఉంది. మెరుగైన వాతావరణాన్ని ఈ రాష్ట్రంలో కల్పించడానికి సిద్ధంగా ఉన్నాము.

MR.SPEAKER: The subject is closed. మీకు వేరే ఫారమ్స్ ఉన్నాయి. వాటిలో రండి. I am not allowing anybody to speak further on the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఒక క్లారిఫికేషన్ ......

MR.SPEAKER: The subject is closed. I will not allow anybody. రోశయ్యగారు చెప్పారు, మీరూ చెప్పారు. You have made your stand very clear and the Government has also made its stand very clear, therefore the subject is closed. మీరు కొన్ని డిమాండ్స్ పెట్టారు. నిన్న ఇన్‌కంప్లీట్‌గా చర్చ జరిగింది, మీరు మీ డిమాండ్స్ పెట్టారు. మా డిమాండ్స్‌కు ప్రభుత్వం నుండి స్పందన రాలేదనేది మీ అభిప్రాయం . The Government has made its stand very clear. ఈ విధంగా ట్యాకిల్ చేస్తున్నామనే మాట చెప్పారు. We are still open for any suggestion అనే మాట వారు చెప్పారు. దీనిపైన ఇంకా ఏదైన చెప్పాలనుకుంటే మీకు ఆప్షన్స్ ఉన్నాయి. ఆ ఆప్షన్స్‌ను మీరు వైండింగ్ అప్‌లో కాని, డిమాండ్స్‌లో కాని చెప్పవచ్చు. If there is anything to further add, I will convene a meeting of the Floor Leaders in my chambers and I will take stock of the situation and ensure that all the Floor Leaders are satisfied. ఇప్పుడు ఛార్జెస్, కౌంటర్ ఛార్జెస్ చేసుకుంటూ పోతూ ఉంటే కష్టం . మీరు చెప్పారు, వారు చెప్పారు. I have also made it very clear.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : క్లారిఫికేషన్ సార్...

MR.SPEAKER: I have made it very clear. రోశయ్యగారు చెప్పారు, మీరూ చెప్పారండీ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : రెండు నిమిషాలే సార్. అధ్యక్షా, రోశయ్యగారు చాల స్పష్టంగా చెప్పారు. నిన్న కూడా చాల స్పష్టంగా అడిగాము. మీరు హౌజ్‌లోనే మాట్లాడుతారు తప్ప, బయట ఏమీ చేయలేరు. ముఖ్యమంత్రిగారి ప్రోద్భలంతో ఇదంతా జరుగుతున్నది. మా వాళ్లకు చాలా అన్యాయం జరుగుతున్నది. ఆయన ఒక ముఠా నాయకుడుగా వ్యవహరిస్తున్నాడు. ఆయన ఈ రోజు సభకు రావచ్చు. హైదరాబాద్‌లోనే ఉన్నారు. ముఖ్యమంత్రిగారిని పిలిపించండి. జె.సి. దివాకర్‌రెడ్డిని పిలిపించండి. వారి ద్వారా చెప్పించండి. వారి ద్వారా చెప్పిస్తేనే నమ్మకం కల్గుతుంది. చేసేది వారు, సమాధానం మీరు చెప్పితే, దాని వల్ల ఫలితం ఉండదు. దయచేసి ఆలోచించండి. ఈ హత్యా రాజకీయాలను వారు ప్రోత్సహిస్తున్నారు. మీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇది పద్ధతి కాదు. ఇదే పద్ధతి అయితే మనం ఏమీ సాధించలేము. ముఖ్యమంత్రిగారు ఊర్లో ఉన్నారు వారిని రమ్మనమనండి, వారి ద్వారా చెప్పించండి. అప్పుడే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. మేము నాలుగు డిమాండ్లు పెట్టాము. ఆ నాలుగు డిమాండ్లపైన ముఖ్యమంత్రిగారిని స్పష్టంగా సమాధానం చెప్పమనండి. ఏవయితే రాజకీయ హత్యలు జరుగుతున్నాయో వాటిని పూర్తిగా కంట్రోల్ చేయండి. మీకూ మంచి పేరు వస్తుంది, రాష్ట్రానికి మంచి పేరు వస్తుంది. మన రాష్ట్రానికి చెడ్డ పేరు తీసుకొని రావద్దు. అందువల్ల మీ ఇన్‌ఫ్లూయన్స్ ఉపయోగించి ముఖ్యమంత్రిగారిని పిలిపించండి.

శ్రీ ఎం .సత్యనారాయణ రావు : అధ్యక్షా, నేను ఎప్పుడూ ఇంటరప్ట్ చేయను. ఆ విషయం మీకు తెలుసు. I have been following the proceedings of this House for the last few days and I was also in the Parliament for a long time. అక్కడి ప్రొసీజర్, ఇక్కడి ప్రొసీజర్ కంపేర్ చేయడం వల్ల ఇంటర్‌ఫియర్ కావలసి వస్తున్నది. మొన్నటి నుండి చూస్తున్నాను. చంద్రబాబునాయుడుగారికి కూడా తెలుసు. వారు కూడా కాంగ్రెస్ నుండి వెళ్లిన వారే. మా దగ్గరే పుట్టాడు, పెరిగాడు. గోత్రం మాది. ఇల్లరికం వెళ్లాడు. ఆయన మా దగ్గర ఉన్నప్పుడు చాల బాగా ఉండేవాడు. ఆయన అంటే నాకు కూడా ప్రేమ ఉండే. కాని తెలుగుదేశం పార్టీలోకి పోయిన తరువాత ఎందుకు ఇట్లా అయిపోయాడో తెలియడం లేదు. బాబుగారూ, నేను విమర్శించడం కాదు. So far as I am concerned, I am informing ఈ ఫ్యాక్షనిజం అంతం చేసే విషయంలో మీతో నేను కూడా ఏకీభవిస్తాను, దానిని కండెమ్ చేస్తాను. Whether it is in Rayalaseema or elsewhere. వయలెన్స్ అన్నది మంచిది కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎంతో మంది త్యాగాలు చేసి సంపాదించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి. ఈ విధంగా చంపుకోవడం సరైన పద్ధతి కాదు. మీతో ఏకీభవిసున్నాను. నిన్న మీరు చెప్పారు. దాదాపు మూడున్నర వరకు చర్చ జరిగింది. నాకు వేరే కార్యక్రమం ఉంటే నేను బయటకు వెళ్లాను. నాలుగు గంటల పాటు చర్చ జరిగింది. మిమ్మల్ని అలా చేశారు. మీరు చెప్పిన అభిప్రాయాలను వారు విన్నారు. ఈ రోజూ కూడా ఇప్పటికి గంటన్నర అయింది. అన్నీ చెప్పారు. బాగానే హైలైట్ అయిపోయింది. అందరికీ తెలిసిపోయింది. కాని పదే పదే మీరు అంటున్నారు ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉండి కూడా రాలేదని. వారు ఎనిమిది గంటల ఫ్లయిట్‌లో బయల్దేరారు. నేను తెలుసుకున్నాను. It is only reaching Hyderabad at 10.00 a.m. You are under wrong impression. పది గంటలకు వస్తారు. ముఖ్యమంత్రిగారు వస్తారు. మీకు ఎవరో రాంగ్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. ఫ్లయిట్ టైమింగ్స్ ఛేంజ్ అయ్యాయి. ఇంతకు ముందు ఢిల్లీలో ఉదయం ఆరు ఇరవైకి బయల్దేరేది. ఇప్పుడు ఎనిమిది గంటలకు చేశారు. వారు పది గంటలకు రీచ్ అవుతారు. ఇందాక పెద్దలు రాజేశ్వరరావుగారుచెప్పారు వారు ఏదైతే సభ దృష్టికి తీసుకొని వచ్చారో, దాని మీద పాపం హోమ్ మినిస్టర్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు. అన్నిటిని పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారు కాబట్టి కోఆపరేట్ చేయండి, బాగుంటుంది అనే మాట మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఈ హౌజ్‌లో వారు కౌల్ అండ్ షక్దర్ కోట్ చేసినపుడు ఏమి చదివారు? I have asked through the Chair the Hon'ble Leader of the Opposition. టోటల్‌గా స్పీకర్‌గారు పార్షియల్‌గా ఉన్నారని చదివారు. ఇది మంచి పద్ధతి కాదు. He has to apologize to the House. వారు రెండు ప్యారాలు చదివారు. Two paragraphs he has read in page 123 of Kaul and Shakdhar i.e. "The Speaker represents the House. He represents the dignity of the House, the freedom of the House and because the House represents the Nation. In a particular way, the Speaker becomes the symbol of the nation's freedom and liberty. Therefore it is right that should be an honored position, a free position and should be occupied always by men of outstanding ability and impartiality". And the second paragraph "The Speaker is the supreme authority inside the House based on his capacity to inspire the Members with confidence about his efforts to give rulings to the best of the ability and judgement uninfluenced by passion or prejudice, unswayed by their impact on his personal position. All the powers vested in him are intended to enable to ensure smooth functioning of the House. In no case, would it be justified for the Speaker to use his powers arbitrarily or in such manner as to prevent the House from functioning" Therefore, I would like to ask the Leader of the Opposition that is the Speaker preventing the House? The Leader of the Opposition has to apologize to the Chair.

(INTERRUPTIONS)

It is very bad on the part of the Leader of the Opposition to speak like that. He has to apologize to the House. He cannot mislead the House.
ఉ 10.00

9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు ఏమి చదువుతున్నారో తెలెయకుండానే చదువుతున్నారా? That ఈయన చదివింది ఏమిటి? he has to apologize to the House. ఇది మంచి పద్ధతి కాదు. you cannot mislead the House.

(అంతరాయం)

ఇది అపాలజీ చెప్పిన తరువాతే ఆయన పోవాలి. ఇది చదివిన తరువాత వదిలేది లేదు. He has to apologise to the House.

SRI Y. RAMAKRISHNUDU: Mr. Speaker, Sir, కిరణ్ కుమార్ రెడ్డి గారు మర్చిపోతున్నారు. ఈ స్టేట్‌మెంట్ ముఖ్యంగా కౌల్ అండ్ షక్దర్‌లో ఉన్నది చదివింది ఒకసారి చూసినట్లయితే – ఇది 1958 సంవత్సరంలో జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పిన మాటలను ఈనాడు చంద్రబాబు నాయుడు గారు చదివి వినిపించారు. Is it wrong? అధ్యక్షా, చూడండి – 'The importance of the prestige and authority of the Speaker has been recognised from the outset of the country's independence" speaking on 08th March, 1958 on the occasion of the unveiling of the portrait of Speaker Patel, జవహర్‌లాల్ నెహ్రూ గారు 1958 సంవత్సరంలో స్పీకర్ గారి యొక్క స్థానం గురించి చెప్పింది చంద్రబాబు నాయుడు గారుచెబితే ఇది ప్రివిలేజ్ క్రింద వస్తుందీ అంటే I cannot say anything. ఎందుకంటే బుక్‌లో ఉన్నది చదివారు తప్ప we have not attributed anything.

మిస్టర్ స్పీకర్:– లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కోట్ చేశారు. Now, the issue is related to the Chair. రాజేశ్వర రావు గారు, రామకృష్ణుడు గారు కూర్చోండి. As far as the Chair is concerned, whatever the Leader of the Opposition has said and the Chief Whip has said, their expressions are very clear. Now the matter is closed.

(అంతరాయం)

నేను మళ్లీ రీఇటరేట్ చేస్తున్నాను. I will convene a meeting in my chambers with the Floor Leaders. As far as the Speaker is concerned, I will leave it to the wisdom of the Chair.

(INTERRUPTIONS)

ఇంకా ఏమైనా అవసరం అనుకుంటే ఈ చర్చ పైన ఫ్లోర్ లీడర్స్ సమావేశాన్ని నా ఛాంబర్‌లో ఏర్పాటు చేస్తాను. అందులో ఇంకా ఫర్దర్‌గా ఏమైనాఉంటే చెప్పవచ్చు.

(INTERRUPTIONS:

I have already clarified. Please excuse me this time. I am telling you that there are no aspersions against the Chair. మీరు పెద్ద మనుషులు.

(INTERRUPTIONS)

వారు చదివింది నెహ్రూ గారి కొటేషన్‌తోబాటు క్రింద ఇంకో పేరా చదివారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అధ్యక్షా, రూల్ 123 లో గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన విషయాన్ని కాని, రామకృష్ణుడు గారు చెప్పిన విషయాన్ని కాని – ఒకసారి అధ్యక్ష పదవిని మీరు అలంకరించిన తరువాత అందులో ఏకగ్రీవంగా అలంకరించిన తరువాత ప్రతిపక్షం తరఫున ఎట్టి పరిస్థితుల్లోను కూడా స్పీకర్ గారి పైన ఎస్పర్షన్ అన్న పదం వచ్చే విధంగా, స్ఫురించే విధంగా మాట్లాడ లేదు. వారు చెప్పిన దానిలో స్పీకర్ గారి యొక్క ఇంపార్షియాలిటీని క్వశ్చన్ చేశారో, ఆస్పర్షన్ చేశారో దానిని ఖండిస్తున్నాను. మా అభిప్రాయం --

MR.SPEAKER: I will appreciate the intention of the Members who have expressed their feelings. I have taken their expressions in the right spirit. I request you all to kindly cooperate with the Chair. The issue is already closed. చాలా ఇంపార్టెంట్ సమస్యలు ఉన్నాయి. దానిని గురించి మాట్లాడండి. స్పీకర్ గురించి అవసరం లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- స్పీకర్ గారు కేవలం టెక్నికల్‌గా స్పీకర్ కాదు కదా? టెక్నికల్ లాంగ్వేజ్‌లో స్పీకర్ is impartial ఇంపార్షియల్‌గా అంపైరింగ్ చేయాలని కూడా రూలులో ఉంది. వారు కూడా చెప్పారు. అందుకే మేము కూడా అనేది మీరు టైమ్ తీసుకున్నారు అని కాదు. మా సబ్జెక్టుకు ఆన్సర్ వచ్చిందా, రాలేదా? దాని పైన మీరు సలహా చెప్పవలసిన అవసరం ఉంది. ఇది వాస్తవం చెప్పవలసిన అవసరం ఉంది. మేము 4, 5 డిమాండ్స్ పెట్టాము. ఒక్కదాని పైన కూడా నిర్దుష్టమైన సమాధానం రాలేదు. అందుకని The Speaker has to act as an umpire impartially. As the Speaker in his capacity and as the representative of the whole State, you have every right to direct the Ruling Party to give the reply as demands by the Opposition Party.

MR.SPEAKER: Please resume your seat. I have well taken the advice of the Leader of the Opposition. ఈ సమయం ఇంకా వృథా కాకుండా నా ఛాంబర్‌లో మీటింగ్ పెడతాను అన్నాను. Please leave the Chair alone. I have already made it clear.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- సత్యనారాయణ రావు గారు, రోశయ్య గారు చెప్పాలి. తమరు హౌస్ ఆర్డర్‌లో పెడితే నేను మాట్లాడతాను.

ఉ.10.10

హౌసుని ఆర్డరులో పెట్టండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మీ వాళ్లను కూర్చోమనండి. ప్లీజ్ కూర్చోండి. Please let him complete.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇందాకా సత్యనారాయణ రావు గారు మాట్లాడేరు. కిరణ్‌కుమార్ రెడ్డి గారు కూడా మాట్లాడేరు. స్పీకరు గారంటే మాకు గౌరవం ఉందని మేము పదే పదే చెబుతున్నాము. మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ముఖ్యమంత్రి గారు ఛాంబరులో ఉన్నారు. వారు ఛాంబరులో ఉన్నారు కాబట్టి హౌసును డైవర్టు చేయడానికి మీ పైన మేము ఆరోపణలు చేసినట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారిని పిలిపించండి. సమాధానం చెప్పమనండి. హౌసు సజావుగా జరుగుతుంది. మీ ద్వారా డిమాండు చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పక్కనే ఉన్నారు. చాలా ముఖ్యమైన సమస్య ఇది. రోశయ్య గారో ఎవరో చెబితే పరిష్కారం కాదు. ఇదే హౌసులో మీరు ఇక్కడ ఉన్నపుడు ముఖ్యమంత్రిగా ఉన్న నన్ను ఎన్నిసార్లు పిలిపించారో ఆలోచించండి. ఎందుకు ముఖ్యమంత్రి గారు రావడం లేదు? ఆయనకు వేరే ఉద్దేశాలు ఉన్నాయా?

మిస్టర్ స్పీకర్ : మళ్లీ చెబుతున్నాను. చంద్రబాబు గారూ ప్లీజ్. I have made my stand very clear. As far as the subject is concerned, I will convey the Floor Leaders' Meeting in my Chambers. No more on this. నిన్న నాలుగు గంటలైంది. ఇప్పుడు సుమారు గంటా నలభై నిముషాలైంది ఈ విషయం మీద. క్వశ్చనవర్ కావాలి. You cannot go on like this. You have made your demands and the Government have responded. If you are not satisfied and if you want to add something, I am convening the Floor Leader's Meeting. Nothing more than this. You are raising the same demands again and again. It is not proper.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నేను ఒక సలహా ఇస్తున్నాను. ఒకవేళ ఇంత జరిగేక కూడా మీకు ఏమి హామీ కావాలో అనే దానిని ఈ డిపార్టుమెంటు తోటి నేను రెండు మూడు నిమిషాలలో హామీలు ఇచ్చి, శాంతి భద్రతలు కాపాడే విషయానికి సరైన సమాధానం ఇస్తాను, ఏదైనా మిగిలి వుంటే. స్పీకరుగా మీరు అనుమతి ఇస్తేనే. ఇప్పటికైనా మీ అనుమతితో నా సమాధానంతో సంతృప్తి పడి, ఈ విషయాన్ని క్లోజ్ చేస్తామంటే నేను మాట్లాడతాను. లేదా క్లోజ్ చేయడానికి మీరు ఏర్పాటు చేయండి.

మిస్టర్ స్పీకర్ : నిన్న జవాబు చెప్పారు కదా. దానికి అదనంగా ఏదైనా యాడ్ చేస్తున్నారా?

శ్రీ కె. జానారెడ్డి : ఇంకో విషయం చెబుతున్నాను. ప్రతిపక్ష నాయకులు గమనించాల్సిన అంశం ఇది.

శ్రీ పి. జనార్దన రెడ్డి(ఖైరతాబాద్) : ఇది కొత్త సంప్రదాయం. (అంతరాయం)

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : మినిస్టరు గారు చెబుతూ వుంటే వీళ్ల కేమిటి సార్?

మిస్టర్ స్పీకర్ : జనార్దన రెడ్డి గారూ, what do you want to say? నేను ఫ్లోర్ లీడర్సు మీటింగుకు పిలిచాను నా ఛాంబరులో.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఒక్క నిముషం. సుమారు గంటా నలభై ఐదు నిమిషాలవుతోంది. చంద్రబాబు గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు నిమిష నిమిషానికి సభకు ఎంత కాస్టు అవుతుంతో చెబుతూ, జనం లైవ్ టెలికాస్టు చూస్తున్నారు మీరు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో అనేవారు. లైవ్ చూసేక 9 సంవత్సరాల తర్వాత చంద్రబాబు గారు అంటున్నారు. మర్దర్సును మేము ఖండిస్తున్నాము. అవి కాకూడదు. కాని నేను మనవి చేసేది, ప్రజలు మనల్ని ఎందుకు ఎన్నుకున్నారో ఆయనకేం తెలుసు? మాకు తెలుసు. జూబ్లీహిల్సులో పెనుగొండ మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డిని వేటాడి మర్డర్ చేశారు. అనంతపురానికి చెందిన ఇద్దరు యువకులు సనత్‌నగర్ కాలనీలో ఉంటే వారిని నడిరోడ్డులో మర్దరు చేశారు. నేను మనవి చేసేది, చంద్రబాబు గారు రెండు చేతులూ ఎత్తి దండం పెడుతున్నారు, ప్రజలు సానుభూతి తెలియజేస్తారని. ఎన్టీ రామారావు గారు జీవించి ఉన్నపుడు ఆయన సి.ఎం. పదవి పోయినపుడు తను 50 సంవత్సరాలు హీరోగా పని చేసినప్పటికీ, దేశంలో నా అంత యాక్టరు ఎవడూ లేడు, కానీ ఈ రోజు నన్ను మించిన యాక్టరు చంద్రబాబు నాయుడున్నాడు అన్నారు. నేను మనవి చేసేది ..

మిస్టర్ స్పీకర్ : నేను ఫ్లోర్ లీడర్సు మీటింగు పిలిచాను.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు తమ సీట్ల నుంచి ముందుకు వచ్చి, ' సి.ఎం. రావాలి, సి.ఎం. సభకు రావాలి.' అంటూ నినాదాలు చేశారు.) (అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఫ్లోర్ లీడర్సు మీటింగ్ కన్వీన్ చేస్తున్నాను. దానిలో ఎవరుంటారు? అందరు ఫ్లోర్ లీడర్సూ ఉంటారు. I am convening the Floor Leaders' Meeting. ఇంతకంటే ఏమిటి? క్వశ్చనవరు పోతోంది. 304 పోతోంది. బడ్జెటు మీద చర్చ పోతోంది. హౌసు ఎలా నడుస్తుంది ఈ విధంగా ఉంటే. ప్లీజ్. దయచేసి కూర్చోండి. సమస్య పరిష్కారం కోసం మళ్లీ ఒకసారి ఫ్లోర్ లీడర్సు మీటింగు పెడుతున్నాను నా ఛాంబరులో. ప్లీజ్. ఎవరికి మైకు ఇచ్చినా సబ్జెక్టులోకి పోతున్నారు. నా పేరు ప్రస్తావించారంటూ అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు. ఇలా అయితే ఎలా జరుగుతుంది హౌసు? ఇష్యూ సీరియస్‌నెస్‌ను బట్టి, ప్రాధాన్యతను బట్టి ఫ్లోర్ లీడర్సు మీటింగును పెడుతున్నాను. దానిని ఉపయోగించుకోండి. సలహాలు చెప్పండి. ఈ విధంగా హౌసులో చేయకండి. You allow the other important issues to go on. మీ వాళ్లను కూర్చోమనండి.

ఉ 10 . 20

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి ' సిఎం రావాలి ' అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్, కూర్చోండి ప్లీజ్ .

( కాంగ్రెస్‌పార్టీ గౌరవ సభ్యులు సర్వశ్రీ వివేకానంద రెడ్డి, ఎస్ రామలింగా రెడ్డి మొదలైన సభ్యులు ' బ్లాక్ మెయిల్ రాజకీయాలు నశించాలి ' అని నినాదాలు చేయసాగారు ) .

మిస్టర్ స్పీకర్ : చాలా విచారకరం . క్వశ్చన్ అవర్ పూర్తిగా పోతుంది . ఇది చాలా విచారకరం . మీరు పోయి కూర్చోండి. It is very unfortunate. I am sorry.

( తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ రెండు వైపుల నుండి గౌరవ సభ్యులు నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు )

MR.SPEAKER: The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 10.22 a.m.)

**( సభ తిరిగి మధ్యాహ్నం 12.05 గంటలకు సమావేశమైనది )**
**( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )**

MR. SPEAKER: All the questions are postponed and will be posted to a later date. All the Papers are deemed to have been laid.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

Notification issued in GO Ms.No. 171, Youth Advancement, Tourism & Culture (Sports) Dept.,

Dt.12.12.2003:

"A copy of the Notification issued in G.O.Ms.No. 171, Youth Advancement, Tourism and Culture (Sports) Department dated 12.12.2003 as required under Section 23 (2) of the Andhra Pradesh Sports Authorities Act, 1988."

## ప్రకటన

## సమాతనంగా ఎన్నికైన శాసన సభ్యులకు సంబంధించి ఒక సెమినార్ ఏర్పాటు గురించి

MR. SPEAKER: I am to announce to the House that the Rajaji International Institute of Public Affairs and Administration will be conducting a Seminar on Practices & Procedures of Andhra Pradesh Legislative Assembly at 4.00 P.M today, Ithe 30th June, 2004 in the Central Hall (Old) of the Assembly Buildings. All the Members are requested to participate in the Seminar. The Press is also invited.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం) : స్పీకర్ సర్, మాకు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ ఇచ్చేందుకు మీరు అవకాశం ఇవ్వాలి. నిన్న మాకు అవకాశం ఇవ్వలేదు కాబట్టి ఈ రోజు తప్పనిసరిగా మాకు మీరు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ ఇస్యూపైన ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టి, అందరు ఫ్లోర్ లీడర్స్‌నూ పిలిచి, ఇంకా ఫర్దర్‌గా సమాచారం వున్నా, లేక ఇంకా నిర్ణయాలు తీసుకొనేటటువంటివి ఏమైనా వున్నా, We will try to resolve the issue.

**( తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు )**

ఈ సమస్య పరిష్కారానికి ఫ్లోర్ లీడర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాను. మీరు అందుకు సహకరించండి. We will have to get on to the Budget. Please. Whatever is unparliamentary - అయ్యన్న పాత్రుడు గారూ, మీరు కూర్చోండి. I have called the Floor Leaders' meeting to resolve the issue. Please. The issue has gone beyond personal explanations. మీరు సమయమంతా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్‌కే వృధా చేస్తే ఎట్లా ? నేను మీకు అవకాశం ఇస్తాను.

( తిరిగి అంతరాయం )

మీరు డిమాండ్స్ చేసారు, ప్రభుత్వం తరపున వారు చెప్పేది వారు చెప్పారు. I have told you. If you are not satisfied I will call Floor Leaders అని చెప్పాను. జరిగిన చర్చలో ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్ వస్తూనే వున్నాయి. ప్రతివారూ పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ కావాలంటే ఎట్లా ? మీరు నోటీసులు ఇచ్చినపుడు కూడా రిస్ట్రెయింట్‌గా వుండండి, కొంతమంది సభ్యులు హౌజ్‌లో లేరని చెప్పాను. అయినా అటు వైపు నుంచీ, ఇటు వైపు నుంచీ ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్ చేస్తూనే వచ్చారు. అందుకని, I will call the Floor Leaders.

( తిరిగి అంతరాయం )

మినిస్టర్‌గారి రిప్లయ్‌లో చాలా పాయింట్స్ క్లారిఫై అయిపోయాయి. వైల్డ్‌గా వున్న ఎలిగేషన్స్‌ను, సబ్‌స్టాన్షియేట్ చేయలేని పరిస్థితులలో వున్న ఎలిగేషన్స్‌ను, ఎక్స్‌పంజ్ చేసాను. అవన్నీ రికార్డ్స్‌లోకి రావు. రికార్డ్స్‌లోకి రానపుడు, వాటికి సంబంధించి ఎక్స్‌ప్లనేషన్స్ అవసరం లేదు.

( తిరిగి అంతరాయం )

అయ్యన్నపాత్రుడు గారూ, నేను అన్నీ ఎక్స్‌పంజ్ చేసాను. ఎక్స్‌పంజ్ చేసిన తరువాత ఇంక మాట్లాడేందుకు ఏముంటుంది ? బడ్జెట్ మీద డిస్కషన్ చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.
మ.12.10

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని అనసాగారు )

మిస్టర్ స్పీకర్ః పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి కుడా మీరు వ్రాసి ఇవ్వాలి. ......

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని అనసాగారు )

బడ్జెట్ మీద మాట్లాడుతారు. వైండింగ్‌అప్ మీరు మాట్లాడాలి. మీకు సమయం ఇస్తాను. అప్పుడు ఈ విషయం మీద ఎంత మాట్లాడాలన్నా మీరు మాట్లాడండి. మళ్లీ హోమ్ డిమాండ్స్ ఉంటాయి. అప్పుడు అవకాశం ఇస్తాను. ఇంకా 20 రోజుల్లో అనేక అవకాశాలు వస్తాయి. వ్యక్తిగత వివరణ కొరకు కూడా చెబుతున్నాను. అన్‌పార్లమెంటరీ, ఎలిగేషన్స్ సబ్‌స్టాంటియేట్ చేయలేరో అవన్నీ కూడా ఎక్స్‌పంజ్ చేసాను. మీరంతా వెళ్లి కూర్చోండి. నేను చెబుతాను. నిన్న 4 గంటలూ, ఈ రోజు 4 గంటలూ ఇదేమిటి?

( పోడియం వద్ద ఉన్న శాసనసభ్యులు శ్రీ పి. కేశవ్, శ్రీ సి. నరేంద్ర కుమార్ ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చింది, మీరు ప్రొటెక్ట్ చేయకుంటే ఎవరు చేస్తారుఅని మాట్లాడసాగారు )

మిస్టర్ స్పీకర్ః మీరంతా వెళ్లి కూర్చోండి, నేను చెబుతాను. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ గురించి ఈ రోజు కూడా క్లారిఫై చేసాను. As far as personal allegations are concerned, I made it very clear. మీరు వ్రాతపూర్వకంగా ఇస్తే నేను అవకాశం ఇస్తాను. ఇప్పుడు మీరంతా వెళ్లి కూర్చోండి. నరేంద్రగారూ మీకు నిన్న మాట్లాడడానికి 10 ని.లు అవకాశం ఇచ్చాను. నేను ఎక్స్‌పంజ్ చేశాను. I was very clear. నేను అన్‌పార్లమెంటరీ ఎక్స్‌పంజ్ చేశాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, అధ్యక్షా....

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నేను ఎక్స్‌పంజ్ చేశాను. అన్‌పార్లమెంటరీ ఎక్స్‌పంజ్ చేశాను.

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని అనసాగారు )

మిస్టర్ స్పీకర్: నేను ఫ్లోర్ లీడర్స్‌ని సమావేశానికి పిలిచాను. మీరంతా వెళ్లి కూర్చోండి. అజెండా పూర్తి చేద్దాము. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో మాట్లాడతాము.

( అంతరాయం )

పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కి సంబంధించినంతవరకూ నేను క్లియర్‌గా చెప్పాను. అయ్యన్నపాత్రుడుగారి విషయంలో క్లియర్‌గా చెప్పాను. ఏదయినా ఎలిగేషన్ ఇక్కడి నుండయినా, అక్కడి నుండయినా ఏది వచ్చినా నేను క్లియర్‌గా చెప్పాను. ఏదయితే ఎలిగేషన్ సబ్‌స్టాంటియేట్ చెయరో , అన్‌పార్లమెంటరీ ఉందో దానిని ఎక్స్‌పంజ్ చేసినట్లుగా చెప్పాను.

( అంతరాయం )

The House is adjourned to meet again at 11.00 a.m. tomorrow, Thursday the 1st July, 2004.

(The House adjourned at 12.17 p.m. to meet again on Thursday the 1st July, 2004)